
హైదరాబాద్ వార్త



# నేడు కేంద్ర బడ్జెట్..నిర్మలమ్మ కరుణించేనా..!

**-మహానగర అభివృద్ధికి కేంద్రానికి ప్రతిపాదనలు**
**-జిహెచ్ఎంసి నుంచి 10,500కోట్లు ..మూసీ ప్రక్షాళనకు 14,500కోట్లు**
**-మెట్రో రెండోదశకొరకు రూ.24,269 కోట్లు ప్రతిపాదనలు పంపిన ప్రభుత్వం**




**హైదరాబాద్, జనవరి 31,ప్రభాతవార్త:** విశ్వనగరంగా రూపుదిద్దుకుంటున్న హైదరాబాద్ నగరానికి కేంద్రం నుంచి ఎంత బడ్జెట్ రాబోతుంది. ఆర్థిక మంత్రి నిర్మలమ్మ మహానగరంపై కరుణ చూపతుందా లేదా అన్న అంశంపై చర్చ జరుగుతుంది. శనివారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో తమకెన్ని నిధులు కేటాయిస్తారోనని నగరపౌరులు ఎదురుచూస్తున్నారు. ఈనేపథ్యంలోనే నగరానికి సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. రహదారులు, ఫ్లై ఓవర్లు, శ్మశానవాటికలు తదితర మోలిక సదుపాయాలతో పాటు. వరద ముంపు సమస్య పరిష్కారం కోసం కూడా తగినన్ని నిధులు అందించాల్సిందిగా కేంద్రంలోని 16వ ఆర్థిక సంఘానికి విజ్ఞప్తి చేసింది. చారిత్రకంగానూ పలు వారసత్వ సంపదలు కలిగి ఉన్న నగరంలో వాటిని పరిరక్షించడంతో పాటు పర్యాటకపరంగానూ అభివృద్ధి చేయాల్సి ఉందని అందుకు జిహెచ్ఎంసిలో 10,500కోట్లు కేటాయించాలని ప్రతిపాదనలు పంపింది. అలాగే మెట్రో రైలు రెండోదశలో 76.4 కి.మీ. మేర 5 కారిడార్లను నిర్మించ తలపెట్టామని, రూ.24,269 కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తోంది. బాపూఘాట్‌ను గాంధీ సరోవర్‌గా అభివృద్ధి చేయాలనుకుంటున్నామని తెలిపింది. మూసీలోకి మురికినీరు ప్రవేశించకుండా ట్రంక్ ఇంటర్‌సెప్టర్‌ను నిర్మించనున్నామని వివరించింది. దీనికి రూ.14,100 కోట్లు మంజూరు చేయాలని కోరింది. అలాగే గోదావరిమూసీ అనుసంధాన ప్రాజెక్టును చేపడుతున్నామని, దీనికి రూ.7,440 కోట్లు ఇవ్వాలని అడుగుతోంది. హైదరాబాద్‌తో పాటు సమీప 27 మునిసిపాలిటీల్లో 7,444 కి.మీ. మేర సీవరేజీ నెట్‌వర్క్ అభివృద్ధికి సమీకృత మురుగు నీటి మాస్టర్ ప్లాన్ ను రూపొందించామని దీనికి రూ.17,212.69 కోట్లు అవసరమని వివరించింది. సిఎం రేవంత్ రెడ్డి సైతం నగరాభివృద్ధికి కేంద్రం తగిన విధంగా సహకరించాలని, కేంద్ర మంత్రివర్గంలో నగరం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జి. కిషన్‌రెడ్డి తనవంతుగా నగరానికి తగిన నిధులొచ్చేలా కృషి చేయాలని పలుసందర్భాల్లో ప్రస్తావించడం తెలిసిందే.

**జనాభాకు అనుగుణంగా..**

గ్రేటర్‌లో పెరు గుతున్న జనాభాకు అనుగుణంగా గత దశాబ్దకాలంలో జీహెచ్ఎంసీ రూ.6 వేల కోట్ల అప్పులు చేసి మరీ ఇప్పటికే రూ.18 వేల కోట్ల అభివృద్ధి పనులు చేసిందని ఆర్థిక సంఘానికి జిహెచ్ఎంసి వివరించింది. ప్రస్తుతం గ్రేటర్ జనాభా 1.40 కోట్లకు చేరిందని రాబోయే రోజుల్లో ఇది వరింత పెరగనుందని అందుకనుగుణంగా వసతుల కల్పనతో పాటు అభివృద్ధి కార్య క్రమాల అవసరాన్ని వివరించింది. ముఖ్యంగా ట్రాఫిక్ ఇబ్బందులు, వాయు కాలుష్యం, వరద ముంపు తదితర సమస్యల పరిష్కారానికి రూ.7, 500 కోట్లు కావాలని కోరింది. నగరంలో పెరుగు తున్న జనాభాతో పాటు చెత్త సమస్యలు పెరుగుతున్నందునడంపింగ్ యార్డుల్లో బయో రెమిడి యేషన్ కోసం రూ.1500 కోట్లు కావాలని వివ రించింది. బయోమైనింగ్ చేయాల్సిందిగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చేసిన సూచనను ఈ సందర్భంగా ప్రస్తావించింది. వర్షాలొస్తే ముంపు సమస్య లేకుండా చేసేందుకు వరద నివారణ పనులకు రూ.800 కోట్లు అవసరమని తెలిపింది. వారసత్వ కట్టడాల పరిరక్షణ, పునరుద్ధరణలకు రూ. 200 కోట్లు, జీఐఎస్ ద్వారా ప్రాపర్టీస్ అసెస్మెంట్ మేనేజ్ మెంట్, మాస్టర్‌ప్లాన్ అమలు, తదితర పనుల కోసం రూ.250 కోట్లు కావాలంది. ట్రాఫిక్, పూడికతీత, విపత్తు నిర్వహణలు తదితరమైన అంశాల్లో ఆధునిక సాంకేతికతతో ఏఐ విని యోగానికి మరో రూ.250 కోట్లు అంతా కలిపి జిహెచ్ ఎంసికి 10,500కోట్లు కోవాలని ప్రభుత్వం పేర్కొంది.

# బిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్..

**-మేయర్ తీరును నిరసిస్తూ జిహెచ్ఎంసి ముందు బిఆర్ఎస్ కార్పొరేటర్ల ధర్నా**
**-తమపై దాడిచేసిన కాంగ్రెస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**
**-బిఆర్ఎస్ కార్పొరేటర్లవి అసత్య ఆరోపణలు : కాంగ్రెస్**






**హైదరాబాద్, జనవరి 31,ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య యుతంగా ప్రభుత్వ వైఖరిపై పోరాడుతున్న తమను అణగదొక్కే విధంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు వ్యవహరించారని బీఆర్ఎస్ కార్పొరేటర్లు మండిపడ్డారు. గురువారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో బిఆర్ఎస్ కార్పొరేటర్లందరినీ సభనుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో మేయర్, కాంగ్రెస్ కార్పొరేటర్ల తీరును నిరసిస్తూ శుక్రవారం ఉదయం బల్దియా కార్యాలయాన్ని బిఆర్ఎస్ ముట్టడించారు. ప్రధాన ద్వారం వద్ద నిల్చొని సీఎం రేవంత్‌రెడ్డి, మేయర్‌కు వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. మహిళా కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు చేసిన దాడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆనంతరం కమిషనర్ ఛాంబర్, అక్కడి నుంచి మేయర్ ఛాంబర్ వద్ద తమ నిరసన ప్రదర్శన చేపట్టారు. కమిషనర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు బీఆర్ఎస్ కార్పొరేటర్లు సిద్ధపడగా..కమిషనర్ అందుబాటులోకి లేకపోవడంతో కొద్ది సేపు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. ఆతర్వాత అడిషనల్ కమిషనర్ శివప్రసాద్ నాయుడుకు మహిళా కార్పొరేటర్లు మన్నె కవితా రెడ్డి, సామల హేమ, ఆర్ సునీత, సింధూ ఆదర్శ రెడ్డి, శాంతిరెడ్డి, దేదీప్య రావులతో కూడిన బృందం ఈ వినతిపత్రం సమర్పించారు. బీఆర్ఎస్ మహిళా కార్పొరేటర్లపై కాంగ్రెస్ కార్పొరేటర్లు దాడులు చేస్తే మేయర్ కనీసం ఖండించడం లేదని బాలానగర్ బీఆర్ఎస్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మండిపడ్డారు. బీసీ మహిళగా గౌరవించి కేసీఆర్ మేయర్ పదవి ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు పోడియం ముందుకు వెళ్లి బీఆర్ఎస్ కార్పొరేటర్ల దగ్గర ఉన్న ప్లకార్డులను గుంజుకొని మేయర్‌పై విసిరి మా మీద నెట్టే ప్రయత్నం చేశారని, మమ్మల్ని అరెస్ట్ చేయించి రాంగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్‌కు తరలించిన తీరును దుర్మార్గమని కార్పొరేటర్లు సామల హేమ, ఆర్ సునీతలు అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయి 420 రోజులు అయినా కూడా ఒక్క గ్యారంటీని సక్రమంగా ఆమలు చేయలేదని కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ విమర్శించారు. ప్రతి రోజూ కొత్త వేషంతో ప్రజలను మభ్యపెడుతూ రేవంత్ రెడ్డి రాష్ట్రంలో తిరుగుతున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని, ప్రజా క్షేత్రంలో ప్రభుత్వ లోపాలను ఎండగడతామని ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్పొరేటర్లు హెచ్చరించారు.

**వారివన్ని అసత్య ఆరోపణలు...**

కాంగ్రెస్ సభ్యులపై బిఆర్ఎస్ కార్పొరేటర్లు చేస్తున్నవన్నీ అసత్య ఆరోపణలని కాంగ్రెస్ కార్పొరేటర్లు మండిపడ్డారు. ఈమేరకు శుక్రవారం మధ్యాహ్నం మేయర్ ఛాంబర్ లో కాంగ్రెస్ కార్పొరేటర్ల సమావేశమయ్యారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు చేసిన ఆరోపణలు, కౌన్సిల్ మీటింగ్ లో జరిగిన అంశాలపై చర్చించారు. అనంతరం చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి,మహాలక్ష్మీ రామన్‌గౌడ్‌లు మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్పొరేటర్లు కౌన్సిల్ తమపై చిటికెలు వేస్తూ వెక్కిరించే విధంగా ప్రవర్తించారని సభను, మేయర్‌ను లెక్కచేయకుండా ప్రవర్తించారన్నారు. ఒకవేళ తమ కార్పొరేటర్లు బిఆర్ఎస్ మహిళా కార్పొరేటర్లపై దాడి చేస్తే వారికి తాము అండగా ఉంటామని పోలీస్ స్టేషన్‌లో సైతం కేసు పెడతామన్నారు. తమ సభ్యుడు, మాజీ మేయర్ బాబాఫసూయుద్దీన్‌పై బిఆర్ఎస్ మహిళా కార్పొరేటర్లు తమ గోర్లతో ఆయన చేతిని గాయపరిచారన్నారు. బిఆర్ఎస్ కార్పొరేటర్లు ప్రజా సమస్యలు పక్కన బెట్టి ఇష్టమొచ్చినట్లు ప్రవర్తిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ అధిష్ఠానం స్క్రిప్ట్ ప్రకారమే నిన్న కౌన్సిల్ లో రౌడీ లాగా ప్రవర్తించారని మండిపడ్డారు. బాబా ఫసియుద్దీన్ మాట్లాడుతూ బీఆర్ఎస్ మహిళ కార్పొరేటర్లు దుర్భాషలడుతూ తనపై దాడి చేశారని వాళ్ళు చేసిన దాడిలో తనకు గాయాలయ్యాయని ఉస్మానియా హాస్పిటల్ కి వెళ్లి ట్రీట్మెంట్ సైతం తీసుకున్నానని తెలిపారు. తనపై జరిగిన దాడిపై పోలీసులు విచారణ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు వాళ్ళ గోర్లలో విషం పెట్టుకుని వచ్చి నాపై దాడి చేసినట్లు తనకు అనుమానం వస్తుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, సి.ఎన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నగరానికి భద్రత కల్పించడం పెనుసవాల్ : సివి ఆనంద్



**పంజగుట్ట,జనవరి 31 (ప్రభాతవార్త)**: హైదరాబాద్ సిటీ పోలీస్ గత సంవత్సరానికి గాను మెగా రివార్డ్ కార్యక్రమాన్ని నిర్వహించినారు. గతసంవత్సరంలో కేసులను గుర్తించడం , పరిష్కరించడంలో గణనీయమైన కృషి చేసిన అధికారులు/సిబ్బంది గుర్తించబడ్డారు, ఇందులో ప్రస్తుత తరుణంలో సీసీఎస్, సైబర్ క్రైమ్ పోలీసులు ధీటుగా ఎదురు కుంటున్నసవాళ్ళను పరిగణనలోకి తీసుకుని, ఈ స్పెషల్ వింగ్స్ చేసిన మంచి పనిని గుర్తించేందుకు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ ట్రోఫీని ఏర్పాటు చేయడం జరిగింది.గత సంవత్సరానికి గాను సిసిఎస్ విభాగంలో ఉత్తమ దర్యాప్తు బృందం వై. హరీష్ కుమార్ టీమ్ , డి. రాంబాబు, ఇన్‌స్పెక్టర్, ఎస్ఐలు, రవి కుమార్,. బి. జయంత్ లకు కమీషనర్ ట్రోఫీని అందించారు.సైబర్ క్రైమ్స్ లో, ఉత్తమ దర్యాప్తు బృందానికి ఎంపికైన కె.మధుసూధన్‌రావు ఇన్‌స్పెక్టర్, ఎస్ఐలు కె.వెంకటేష్, సిహెచ్ .మహిపాల్, ఎ.మాధవి లకు కమిషనర్ ట్రోఫీని అందించారు . ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు చేస్తున్న అహర్నిశల కృషిని అభినందించారు. ఎనభై లక్షల జనాభాతో వివిధ రకాల నేరస్తులు, వారందరికీ న్యాయం చేయడం అసాధ్యమైన పని అయినప్పటికీ మన పోలీసులు అందులో రాణిస్తున్నారని అన్నారు. మనము ప్రతిరోజూ ఏదో ఒక బందోబస్తు / భద్రతా ఏర్పాట్లతో చాలా బిజీగా ఉంటాము. నగరంలో ఎప్పుడు ఎలాంటి నేరాలు జరిగినా ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించి కేసులను సత్వరమే పరిష్కరిస్తున్నాం. మనము జట్టుగా కలిసి చేసిన ప్రయత్నాల వల్లనే హైదరాబాద్ సిటీ పోలీసులు ప్రశంసలు అందుకోవడంతోపాటు దేశంలోనే చెప్పుకోదగ్గ ఖ్యాతిని ఆర్జిస్తున్నారు. మన పోలీసులు తమ విధుల పట్ల అంకితభావంతో, అలుపెరగని కృషి వలనే సమాజంలో శాంతి మరియు ప్రశాంతతకు మార్గం సుగమం అయింది. మన నగరంలో జనాభా అతి వేగంగా పెరుగుతున్నది. వ్యాపారాలు సముదాయాలు మరియు అర్థరాత్రుల వరకు కూడా ప్రజలు రోడ్లపై సంచరించడం జరుగుతుంది అని పోలీసు కమిషనర్ పేర్కొన్నారు. మనము కేవలం పదహారువేల మంది పోలీసులతో నగరానికి భద్రత కల్పించడం మరియు సేవలందించడం చాలా పెద్ద సవాలు, అయినప్పటికీ మన పోలీసులు బాగా పని చేస్తున్నారు. పోలీసు కమిషనర్ గారు హైదరాబాద్ సిటీ పోలీసు అధికారుల విధి నిర్వహణలో చూపిస్తున్న అంకితభావం మరియు నిబద్ధతను ప్రశంసించారు వారి విధులను నిర్వర్తించడంలో మరియు కేసులను గుర్తించడంలో గణనీయమైన కృషికి మరియు అసాధారణమైన అంకితభావంతో విజేతలు గా నిలిచినందుకు రివార్డ్ గ్రహీతలను అభినందించారు.ఎన్. శ్వేత, ఐపిఎస్ సిసిఎస్ డిడి అడిషనల్‌సిపి క్రైం ఆండ్ సిట్, , డి.కవిత డిసిపి సైబర్ క్రైమ్ హైదరాబాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలి : మంత్రి జూపల్లి

**-ఎక్సైజ్ అకాడమీలో మంత్రి ఆకస్మిక తనిఖీ**
**-మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక నిఘా పెట్టాలి**
**-129 మంది మహిళా ట్రైనీ కానిస్టేబుళ్లకు అభినందనలు**



**అత్తాపూర్ జనవరి31,ప్రభాతవార్త :** ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ట్రైనీ కానిస్టేబుళ్లకు మంత్రి జూపల్లి ఆకస్మిక తనిఖీసూచించారు.శుక్రవారం బండ్లగూడలోని ఎక్సైజ్ అకాడమీలో ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆక్మసిక తనిఖీ చేశారు. అకాడమీ డైరెక్టర్ అజయ్ రావు, ఇతర అధికారులు మంత్రి జూపల్లికి స్వాగతం పలికారు. అకాడమీ పనితీరును అధికారులు మంత్రికి వివరించారు. అకాడమీ అంతా కలియతిరిగిన మంత్రి ఆయా విభాగాల పనితీరు తెలుసుకున్నారు. అనంతరం ప్రస్తుతం అకాడమీలో శిక్షణ పొందుతున్న 129 మంది మహిళా ట్రైనీ కానిస్టేబుళ్లతో సంభాషించారు. శిక్షణ తరగతుల్లో చెప్పుతున్న పాఠాలు, ఫిజికల్ ట్రైనింగ్ గురించి చర్చించారు. అకాడమీలో భోజనం ఎలా ఉందని, నీటి సమస్య ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. అకాడమీలో అందుతున్న సేవలు, అక్కడి సౌకర్యాలు , శిక్షణ తరగతులు, ఇతర అంశాల గురించి శిక్షణ పొందుతున్న ఎక్సైజ్ మహిళా కానిస్టేబుల్స్ ను అడిగి తెలుసుకున్నారు. ట్రైనీలను ఉద్దేశించి మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న పోటీని తట్టుకుని.. మీరంతా ఎంతో కష్టపడి, స్వయంకృషితో ఈ ఉద్యోగానికి ఎంపికయ్యారని అభినందించారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ట్రైనీ కానిస్టేబుళ్లకు సూచించారు. సమాజానికి మేలు చేసేలా సేవలు అందించాలని, అంకితభావంతో పని చేయాలని కోరారు. సమాజ శ్రేయస్సుకు మాదకద్రవ్యాల నియంత్రణ ఎంతో ముఖ్యమని, గంజాయి, డ్రగ్స్, అక్రమ మద్యం, సారా అమ్మకాలు, రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టి, వాటి బారి నుంచి యువతను కాపాడేందుకు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఉద్బోధించారు. మాదకద్రవ్యాల సరఫరా, వినియోగించే వారి సమాచారాన్ని తెలుసుకొవడం ద్వారా, వాటి మూలాల నుంచి అరికట్టాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ చేస్తున్నదని అన్నారు. ఎక్సైజ్ అకాడమీలో సౌకర్యాలు బాగున్నాయని, రానున్న రోజుల్లో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు.మంత్రి వెంట ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ, అబ్కారీ శాఖ కమిషనర్ చేవ్వూరు హరికిరణ్ ,తదితరులు ఉన్నారు.

## బండ్లగూడ కార్పొరేషన్ నూతన భవనం పరిశీలించిన ప్రకాశ్‌గౌడ్

**- రూ.13.కోట్లతో నిర్మితమైన నూతన కార్పోరేషన్ భవనం**




ప్రారంభానికి సిద్ధంగా ఉన్న బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ నూతన కార్యాలయంను పరిశీలిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్.

**నార్సింగి, జనవరి 31 ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ నూతన భవనంను శుక్రవారం ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, కమీషనర్ శరత్‌చంద్ర, అనురగణంతో కలిసి వెళ్లి పరిశీలించారు. ఈ నెల 6.వ,తేదీన ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా ఈ భవనంను ప్రారంభింపచేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ గండిపేట మండలం కిస్మత్‌పూర్ గ్రామ సర్వే నెంబర్ 181.లోని 2.07ఎకరాల ప్రభుత్వ భూమిలో రూ.12.కోట్ల 82లక్షలు వెచ్చించి 32,250స్క్వయర్ ఫీట్ల విస్తీర్ణంలో జి+1 అంతస్థులతో బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ భవనంను నిర్మించడం జరిగిందని వివరించారు. అన్ని రకాల అత్యాధునిక హంగులతో ఈ భవనంను ప్రజల సౌకర్యం కోసం నిర్మించామని తెలిపారు. ఈ నెల 6.వ,తేదీ ఉదయం పదిన్నర గంటలకు మంత్రి చేతుల మీదుగా ఈ భవనంను ప్రారంభించుకుంటున్నామని, ఇక నుంచి అన్ని రకాల సేవలు కొత్త భవనం నుంచే అందించబడుతాయని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర, మున్సిపల్ అధికారులు, మాజీ మేయర్ బి.మహేందర్‌గౌడ్, మాజీ కౌన్సిలర్లు బి.సాగర్‌గౌడ్, శ్రీనాథ్‌రెడ్డి, రాము, అస్లాం, మాజీ సర్పంచ్‌లు పి.కృష్ణారెడ్డి, ఆంజనేయులు, సీనియర్ నాయకులు జి.సురేష్‌గౌడ్, ఎ.నరేష్ కుమార్. ఖాజా, సిద్దిఖ్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ ప్రజల హృదయాలలో జీవించే ఉన్నారు : వెన్నెల గద్దర్



గద్దర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న వెన్నెల గద్దర్, యాదగిరి, శంకర్, మల్లేష్ తదితరులు

**సైఫాబాద్, జనవరి 31 ప్రభాతవార్త:** ప్రజా యుద్ధనౌక గద్దర్ మరణించలేదని ప్రజల హృదయాలలో బ్రతికే ఉన్నారని చిరస్థాయిగా నిలిచిపోయారని తెలంగాణ సాంస్కృతిక సారధి ఛైర్మన్ వెన్నల గద్దర్ చెప్పారు. గద్దర్ జయంతిని పురస్కరించుకుని గద్దర్ అభిమానుల సంఘం అధ్యక్షుడు సి.ఎల్.యాదగిరి ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన ప్రజా యుద్ధనౌక గద్దర్ సాగుతున్న ప్రజా పాటల సభలో ఆమె ప్రసంగించారు. గ్రామాల్లో ప్రతి ఇంటిలో, పాఠశాలల్లో ఆయన పాటలు వినిపిస్తూనే ఉన్నాయని తెలంగాణలో ఏచరిత్ర రాయాలన్న ప్రజాకవి కాళోజీ నారాయణరావు తరువాత గద్దరదే రాయాలని చెప్పారు. పేద, దళిత, అనగారిన వర్గాల కోసం ఎంతో కృషి చేశారన్నారు. సి.ఎల్.యాదగిరి మాట్లాడుతూ గద్దర్‌పై కేంద్ర హోంశాఖ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బడుగు, బలహీన వర్గాలు, పేద, ఆదివాసీలను తను ఆట, పాటల ద్వారా చైతన్యవంతం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆనేక మంది కళాకారులు గద్దర్ పాటపై పాటలు పాడి అకట్టుకున్నారు. ఈ సభలో నిర్మలా జగ్గారెడ్డి, తెలంగాణ రాష్ట్ర దళిత సేన అధ్యక్షుడు గంటా మల్లేష్, ప్రముఖ బుద్ధిస్ట్ హరినాథ్, దళిత సంఘాల నేతలు జి.శంకర్, రాజలింగం, చక్రాల రవి, వరంగల్ రవి తదితరులు పాల్గొని ప్రసంగించారు. తొలుత వీరు గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేసి పంపిణి చేశారు.

## ఫ్యాన్సీ నంబర్లకు కాసుల వర్షం

**-టిజి 09 ఇ0009 నవంబర్‌కు రూ.10,46,999**

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త**

ఫ్యాన్సీ నెంబర్ల రవాణా శాఖకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. ఖైరతాబాద్ రవాణాశాఖకు శుక్రవారం ఒక్కరోజే రూ.38.76లక్షల ఆదాయం వచ్చినట్లు హైదరాబాద్ జేటీసీ రమేష్ తెలిపారు.టీజీ 09 ఇ 0009 నంబర్‌కు రూ.10,46,999 చెల్లించి వెంకటేశ్‌గౌడ్ దక్కించుకున్నారు. బిడ్‌లో అత్యధికంగా 9 నంబర్‌కు భారీ డిమాండ్ ఏర్పడిందని జేటీసీ వివరించారు.

**అత్యధిక ధర పలికిన నంబర్లు ఇవే..**

-టీజీ 09 డి 9999 నంబర్ రూ.6,26,000 ఎటర్నల్ అవెన్యూస్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్.
-టీజీ 09 ఇ 0001 నంబర్ రూ.4,69,900 మేరటి శ్రీనివాస్‌రెడ్డి
-టీజీ 09 ఇ 0005 నంబర్ రూ.2,43,001 కరా కౌన్సిల్ ప్రైవేట్ లిమిటెడ్
-టీజీ 09 ఇ 0006 నంబర్ రూ.2,25,117 గాయజ్ జ్యుయెల్లరీ ప్రైవేటు లిమిటెడ్
-టీజీ 09 ఇ 0007 నంబర్ రూ.1,58,003 ఎస్.కే.కార్ లాంజ్
-టీజీ 09 ఇ 0003 నంబర్ రూ.1,11,000 వైట్ లైన్ మెరైన్ బంకర్స్ ప్రైవేట్ లిమిటెడ్
-టీజీ 09 ఇ 0027 నంబర్ రూ.1,09,000 న్యూల్యాండ్ లేబొరేటరీస్ లిమిటెడ్
-టీజీ 09ఇ 0019 నంబర్ రూ.1,00,019 సితార ఎంటర్ ప్రైజెస్

## ఆర్థిక ఇబ్బందులతో కానిస్టేబుల్ ఆత్మహత్య

**హైదరాబాద్, జనవరి 31 ప్రభాతవార్త:** కానిస్టేబుల్ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అంబర్‌పేట దుర్గానగర్‌లో నివాసముంటూ మాదన్న పేట పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు (42) ఆయనకు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. 2007 బ్యాచ్‌కు చెందిన వెంకటేశ్వర్లు గురువారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు .కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, వెంకటేశ్వర్లు ఆర్థిక ఇబ్బందులు కారణంగానే ఆత్మహత్యకు పాల్పడ్డాడరని పోలీసులు భావిస్తున్నారు.

## చిన్నారిపై వీధి కుక్కల దాడి

**అత్తాపూర్ జనవరి31,ప్రభాతవార్త :** వీధి కుక్కల స్వైర విహారం సృష్టించిన ఘనట రాజేంద్రనగర్‌లోని డైరీ ఫామ్ గోల్డెన్ హైట్స్ కాలనీలో చోటుచేసుకుంది. శుక్రవారం ఉదయం ఇంటి ముందు ఆడుకుంటున్న చిన్నారి సుహాసిని(4) పై విధి కుక్కలు విచక్షణారహితంగా దాడి చేసి గాయపర్చాయి.భయంతో చిన్నారి పరుగులు తీసిన వదలకుండా కుక్కలు వెంబడి పడి రోడ్డుపైకి ఈడ్చుకెళ్లాయి.చిన్నారి అరుపులు విన్న తల్లి వీధి కుక్కలను వెళ్లగొట్టింది.అప్పటికే చిన్నారిగా గాయ్యాలు అయ్యాయి.దీంతో హుటాహుటిన ఆసుపత్రి తరలించారు.ఈ సందర్భంగా పలువురు కాలనీ వాసులు మాట్లాడుతూ....కాలనీలో విధి కుక్కల బెడద విచ్చలవిడిగా ఉందని చిన్న పిల్లలను బయటకి పంపాలంటేనే భయం వేస్తుందని కాలనీలలో విధి కుక్కల నియంత్రణను జిహెచ్ఎంసి అధికారులు గాలి వదిలేశారని వాపోయారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి విధి కుక్కల నివారణపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## నకిలీ పత్రాలను సృష్టించి భూవిక్రయం

**-నిందితుడి అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు**

దుండిగల్, జనవరి 31 ప్రభాతవార్త: నకిలీ ధృవపత్రాలను సృష్టించి కబ్జాలకు పాల్పడిన ఓ రియల్ వ్యాపారిని దుండిగల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..నగరంలోని ఖైరతాబాద్ పరిధి ఆనంద్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌కు చెందిన అనిల్‌కుమార్‌వర్మ(77) రియల్ వ్యాపారి. గత కొన్ని సంవత్సరాలుగా గండిమైసమ్మదుండిగల్ మండల పరిధిలోని పలు చోట్ల భూముల క్రయవిక్రయాలు జరుపుతూ రియల్‌వ్యాపారం నిర్వహిస్తున్నారు. కాగా దొమ్మరపోచంపల్లి సర్వేనంబర్ 315/1లో 2ఎకరాల17గుంటల స్థలానికి జానకీదేవి భూయజమాని. ఆమె తన 2ఎకరాల17గుంటల స్థలాన్ని గొల్లెం చంద్రప్రకాశ్‌రావుకు విక్రయించగా ఆయన వద్ద నుండి మొత్తం స్థలాన్ని సైమెడ్‌ల్యాబ్స్‌లిమిటెడ్ ప్రతినిధి మోహన్‌రావు కొనుగోలు చేసి 2ఎకరాల స్థలంలో మాత్రమే పోజిషన్‌లో ఉన్నారు. మిగులు 17గుంటల భూమిలో మోహన్‌రావు పొజిషన్‌లో లేనట్లు తెలుసుకున్న అనిల్‌కుమార్‌వర్మ సదరు భూమి స్వాధీనం చేసుకోవడానికి స్థానికంగా ఉన్న కొంతమందితో కలిసి పథకం రచించారు. అసలు యజమాని అయిన జానకీదేవి పేరుతో నకిలీ ఐడి కార్డులు తయారు చేశారు. మరో మహిళను జానకీదేవిగా చూపి ఆమె సంతకాన్ని ఫోర్జరి చేసి 17గుంటల భూమికి సంబంధించి నకిలీ ధృవపత్రాలను సృష్టించారు. అనంతరం మానస అనే మహిళకు 17గుంటల స్థలాన్ని విక్రయించి అనిల్‌కుమార్‌వర్మ సొమ్ము చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ తరువాత మానస తాను కొనుగోలు చేసిన స్థలం స్వాధీనం చేసుకోవడానికి వెళ్ళడంతో మోహన్‌రావు అడ్డుకున్నారు. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. తాను కొనుగోలు చేసిన స్థలాన్ని అనిల్‌కుమార్‌వర్మ అనే వ్యక్తి అక్రమంగా విక్రయించినట్లు తెలియడంతో మోహన్‌రావు దుండిగల్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న దర్యాప్తు చేపట్టగా అనిల్‌కుమార్‌వర్మ నకిలీ ధృవపత్రాలను సృష్టించినట్లు నిర్ధారణ అవడం శుక్రవారం అతన్ని అదుపులోకి తీసుకున్నారు. విచారణ చేయగా అనిల్‌కుమార్‌వర్మ నేరం అంగీకరించడంతో అరెస్ట్ చేసి నిందితున్ని రిమాండ్‌కు తరలించారు.

## నూతన కమిషనర్‌ను కలిసిన బిజెపి నాయకులు



కమిషనర్ వెంకటేష్‌నాయక్‌ను సత్కరిస్తున్న విఘ్నేశ్వరచారి తదితరులు

**దుండిగల్, జనవరి 31 ప్రభాతవార్త:** దుండిగల్ పురపాలిక సంఘం నూతన కమీషనర్ వెంకటేష్‌నాయక్‌ను శుక్రవారం భాజపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి పురపాలిక పరిధిలోని సమస్యలను త్వరితంగా పరిష్కరించి అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలని కోరారు. కార్యాక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి విఘ్నేశ్వరచారి, మున్సిపల్ అధ్యక్షులు పీసరి క్రిష్ణారెడ్డి, ఎస్టిమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యామ్‌రావు, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, ప్రభాకర్‌రెడ్డి, ఆకుల మల్లేష్, యాదగిరి, విజయ్, వెంకటేష్ నాయక్, యశ్వంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నల్లకుంటలో అభివృద్ధి పనులు ప్రారంభం

**-పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ అమృత**



నల్లకుంటలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ వై.అమృత

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త**

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. శుక్రవారం నల్లకుంట డివిజన్ పరిధిలో సెంట్రల్ మిరిడియన్, ఫీవర్ ఆస్పత్రి చౌరస్తా నుండి రత్నానగర్ వరకు 44లక్షల సిసి రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ వై.అమృతతో కలిసి ప్రారంభించారు. అంతకు ముందు స్థానిక కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చి ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనులు నాణ్యత పాటించేలా స్థానిక పెద్దలు పర్యవేక్షించాలని సూచించారు. ఎక్కడ, ఎలాంటి సమస్యలు నెలకొన్న వాటి పరిష్కారానికి తనను నేరుగా కలవవచ్చని పేర్కొన్నారు. నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నల్లకుంట డివిజన్ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, బిఆర్‌ఎస్, బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## తాగునీరు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని వినతి



జలమండలి జిఎం శ్రీను నాయక్ వినతిపత్రం అందజేస్తున్న బాలాజీ నగర్ కాలనీ వాసులు

**మెహిదీపట్నం, జనవరి 31, ప్రభాతవార్త :** గుడిమల్కాపూర్ డివిజన్ బాలాజీ నగర్ కాలనీలో గత కొంతకాలంగా తాగునీరు, డ్రైనేజీ సమస్యలు తీవ్రమవడంతో శుక్రవారం బాలాజీ నగర్ నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ అనిల్ చారి ఆధ్వర్యంలో కాలనీవాసులు జలమండలి జిఎం శ్రీను నాయక్ కలిసి సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు కాలనీలో నిత్యం ఎక్కడో ఒకచోట డ్రైనేజీ సమస్యలు ఉత్పన్నమవడంతోపాటు కాలనీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. ప్రస్తుతమే తీవ్రంగా తాగునీటి సమస్య ఉంటే రానున్న వేసవి కాలంలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ తాగునీటి సమస్యతో కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నెలకొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో రాజు, రంగారెడ్డి, భరణి, చెంచయ్య, శ్రీనివాస్ చారి, రాము, సునీల్ రెడ్డి, మహేష్, బబ్లు, సతీష్ లో ఉన్నారు.

## నిమ్స్‌లో ఉద్యోగుల పదవీ విరమణ



**పంజగుట్ట, జనవరి 31 (ప్రభాతవార్త):**

నిమ్స్ ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తున్న పలువురు ఉద్యోగులు శుక్రవారం పదవీ విరమణ చేశారు. ఆసుపత్రి మొదటి అంతస్థులోని లెర్నింగ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆసుపత్రి డైరెక్టర్ నగరి భీరప్ప వారిని ఘనంగా సత్కరించి, వారు ఆసుపత్రికి అందించిన సేవల్ని కొనియాడారు. పదవీ విరమణ పొందుతున్న వారిలో ఆర్. పద్మాలత అసిస్టెంట్ రిజిస్ట్రార్, వి. కుమార స్వామి సీనియర్ టెకినికల్ ఆఫీసర్, సయ్యద్ తాజుద్దీన్ హుస్సేన్ కద్రి ఈసీజీ టెకినీషియన్ గార్లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ లిజా రాజశేఖర్, డా. నాగేశ్వర్ రావు, ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ డా. శాంతివీర్ , సత్య గౌడ్, మార్తా రమేష్, శ్రీనివాసులు, శ్రీనివాస్ రావు, వివిధ ఉద్యోగుల సంఘ నాయకులు , ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రసంగించారు.

## ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**: మాజీ కార్పొరేటర్ రేణు సోనీ**



**చార్మినార్, జనవరి 31 ప్రభాతవార్త :** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్విని యోగం చేసు కోవాలని మాజీ కార్పొరేటర్ రేణు సోనీ అన్నారు. పాతబస్తీ దేవిబాగ్‌లోని హరిఓం పాలిక్లిని క్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ఆమె పాల్గొన్నారు. డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య శిబిరం నిర్వాహకులు గౌరీశంకర్ సోనీ, చార్‌కమాన్ స్వర్ణకార యూనియన్ అధ్యక్షులు అంజనే యులు, వైద్యులు పాల్గొన్నారు.

## గౌడ వృత్తి మీద ఆధారపడినవారిని ఆదుకోవాలి

**ఎక్సైజ్ శాఖ కమిషనర్‌ను కలిసిన యెలికట్టే విజయ్‌కుమార్ బృందం**



రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ హరికిషణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న గౌడ జన హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు యెలికట్టె విజయ్‌కుమార్ గౌడ్ ప్రతినిధి బృందం

**హైదరాబాద్, జనవరి 31 ప్రభాతవార్త**

రాష్ట్రంలో గౌడ వృత్తి మీద ఆధారపడి 2లక్షల 25 వేల మంది ఉన్నారు, వారి అందరికీ గుర్తింపు కార్డు లేకపోవడం వల్ల ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు అందకుండా పోతున్నాయని గౌడ జన హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు యెలికట్టె విజయ్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ హరికిషణ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎక్సైజ్ శాఖ కమిషనర్‌ను కలుసుకొని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ .. సొసైటీ ఎన్నికలు ప్రతి 5 ఏళ్లకు ఒకసారి నిర్వహించాలి కానీ 10,15 ఏళ్ళ కిందట జరిగి అవే కొనసాగుతున్నాయి మీ అధికారులు వీటి విషయంలో జాప్యం చేస్తున్నారు తక్షణం మీ అధికారులతో చర్చించి గీత పారిశ్రామిక సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. నూతన గ్రామ పంచాయితీలు ఏర్పడి 10 ఏళ్లు దాటిన అక్కడ కొత్తగా సొసైటీలు, టీఎఫ్‌టీలు ఇవ్వడం లేదు, అలాగే గతంలో ఉన్న సొసైటీ లకు సరిహద్దులు నిర్వహించక పోవడం వల్ల చాలా సమస్యలు వస్తున్నాయి కాబట్టి తక్షణం బౌండరీ లు ఏర్పాటు చేయాలని కోరారు. కల్లు గీత వృత్తి దారులకు కోసం అబ్కారీ శాఖ అధికారులు ఉండగా పోలీస్ శాఖ జోక్యం చేసుకుని వృత్తి చేసే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు తక్షణం వారి జోక్యం చేసుకోకుండా ప్రభుత్వానికి నివేదిక పంపి వృత్తి దారులకు అండగా ఉండాలన్నారు. వృత్తిలో ప్రమాదంలో మరణించిన, అంగ వైకల్యం పొందినా వారికి ఇచ్చే ఎక్స్ గ్రేషియా 8 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నవి వాటిని విడుదల చేయుటకు వెంటనే ప్రభుత్వానికి నివేదిక పంపి విడుదల చేసి ఆయా కుటుంబాలను ఆదుకోవాలని కోరుచున్నాము. మెడికల్ బోర్డు అని 3 డాక్టర్లు బృందం ప్రమాదంలో శాశ్వత అంగ వైకల్యం పొందినా వారికి ఇచ్చే సర్టిఫికెట్ రద్దు చేసి 100 పడకల సివిల్ సర్జన్ డాక్టర్ రిపోర్ట్ ఆధారంగా ధృవీకరించాలి .సొసైటీ, టీ ఎఫ్‌టీలు దరఖాస్తు చేసుకున్న నెలలు తరబడి పెండింగ్ లో ఉన్నవి వాటిని తక్షణం మంజూరు చేయాలని కోరుచున్నారు. వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కవచం(సేఫ్టీ కిట్స్)పంపిణీ చేసి ప్రమాదాలను అరికట్టాలి, గౌడ వృత్తి సమస్యల పరిష్కారానికి గౌడ సంఘాలతో పాటు మీ అధికారులతో జాయింట్ సమావేశం ఏర్పాటు చేసి వృత్తిదారుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేసినట్లు విజయ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొనపుర ఆంజనేయులు గౌడ్, చంద్రం దుర్గా గౌడ్, బిక్కు బుచ్చయ్య గౌడ్, దాంతురి సోమన్న గౌడ్, తదూరి లింగయ్య గౌడ్, వీరన్న గౌడ్, అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు సాహిత్య విమర్శ-పర్యాలోచనం గ్రంథావిష్కరణోత్సవం



గ్రంథావిష్కరణ కావిస్తున్న సుజాతారెడ్డి, శివారెడ్డి, చెన్నయ్య, చెన్నప్ప, చంద్రశేఖర్‌రెడ్డి తదితర అతిథులు

**నాంపల్లి, జనవరి 31 ప్రభాతవార్త :** పాఠకుల్లో సాహిత్య అభిరుచిని కలిగించి మంచి రచనలు రావడానికి దోహదం చేసే ప్రక్రియ విమర్శ అని తెలంగాణ సారస్వత పరిషత్తు రూపొందించిన తెలుగు సాహిత్య విమర్శ-పర్యాలోచన గ్రంథావిష్కరణ సభలో ప్రముఖ వక్తలన్నారు. బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా. ముదిగంటి సుజాతారెడ్డి విశిష్ట అతిథులు ప్రముఖ సాహితీవేత్తలు ఆచార్య ఎస్.వి.రామారావు, డా. డి.చంద్రశేఖర్‌రెడ్డి, ఆచార్య మసన చెన్నప్ప, డా. సుంకిరెడ్డి నారాయణరెడ్డిలు, డా. సి.మృణాళిని, డా. వి.త్రివేణి, డా. మారోజు దేవేంద్ర, పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య తదితరులతో కలిసి తెలుగు సాహిత్య విమర్శ-పర్యాలోచనం గ్రంథాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. తెలుగులో కందుకూరి వీరేశలింగం మొట్టమొదటి విమర్శ గ్రంథం రాశారని, తర్వాతి కాలంలో కట్టమంచి రామలింగారెడ్డి వంటివారు ముందుకు నడిపారని, ఆధునిక కాలంలో అనేక ధోరణులు సాహిత్య విమర్శలో చోటుచేసుకున్నాయని వివరించారు. చెన్నయ్య స్వాగతోపన్యాసం చేయగా డా. ఎ.సిల్మానాయక్ సమన్వయకర్తగా వ్యవహరించారు. చివరిగా వక్తలు తమ ప్రసంగాలలో సాహిత్య విమర్శ చరిత్రను, వికాసాన్ని విపులంగా ప్రస్తావించారు.

## అద్భుత పాటలతో అలరించిన సినీ సంగీత విభావరి



గాయనీ పేరి విజయలక్ష్మిలను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:** అద్భుతమైన పాటలతో శ్రీ ద్యుతి మ్యూజికల్ అకాడమీ ఫౌండేషన్, విజయ క్రియేషన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమం అందరిని అలరించింది. గాయనీ గాయకులు, నిర్వాహక సంస్థ అధినేతలైన పేరి నాగేశ్వరరావు, పేరి విజయలక్ష్మి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో అద్భుతంగా గాన కార్యక్రమం జరిగింది. నిర్వాహక సంస్థ కార్యదర్శి పేరి విజయలక్ష్మి జన్మదినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాత కొత్త పాటల కలయికతో, సుమారు 75 కు పైగా పాటలకు పాటలతో, ఉభయ రాష్ట్రాలలో పేరుపొందినటువంటి గాయని గాయకులు చేత అద్భుతంగా పాడి ప్రేక్షకులందరికీ మెప్పించినటువంటి, నాగేశ్వరరావు, విజయ దంపతుల్ని అందరూ కొనియాడటం జరిగింది. విజయలక్ష్మి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఉప్పల్ అభయ ఫౌండేషన్ లో అన్నప్రసాద కార్యక్రమం జరిగింది. సేవా కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ ప్రభుత్వ పాఠశాలకు త్వరలో జరగబోయే పరీక్షల సందర్భంగా ఎగ్జామినేషన్ కిట్టును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న విజయ్ కుమార్, కృష్ణవేణి ,శ్రీధర్, కర్ర శ్రీనివాస్, మరియు అధ్యక్షులు నాగేశ్వరరా వు, కార్యదర్శి విజయలక్ష్మి, ముఖ్య అతిథులుగా సిండికేట్ బ్యాంక్ పూర్వ ఏజీఎం పేరి కామేశ్వరరావు, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ చైర్మన్ దుర్గాప్రసాద్ హాజరై అద్భుతంగా గానం చేసిన వారిని సత్కరించడంతో నిర్వాహకులను అభినందించారు.

## విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మరింత మెరుగు

**-యూఎస్ కాన్సులేట్ పొలిటికల్ అండ్ ఎకనామిక్ అడ్వైజర్ ఫ్రాంక్ టెలుటో**



సమావేశంలో మాట్లాడుతున్న ఫ్రాంక్‌టెలుటో

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:**

అమెరికా యూనివర్సిటీలలో విద్యను అభ్యసిస్తున్న, విద్యను అభ్యసించాలనుకుంటున్న విద్యార్థులకు భవిష్యత్తులో మరిన్ని ఉపాధి అవకాశాలు పెరుగుతా యని యుఎస్ కాన్సులేట్ పొలిటికల్ అండ్ ఎకనామిక్ అడ్వైజర్ ఫ్రాంక్ టెలుటో అన్నారు. ఈమేరకు శుక్రవారం హయత్ ప్లేస్‌లో గ్లోబల్ ట్రీ సంస్థ ఆధ్వర్యంలో అమెరికా ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఫ్రాంక్ మాట్లాడుతూ విద్యార్థులకు ట్రంప్ అధ్యక్షుడిగా వచ్చిన తర్వాత కొత్తగా వచ్చిన నిబంధనలు ఏమీ లేవని పాత నిబంధనలు అమలు చేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు క్యాంపస్ లోపల వచ్చే పార్ట్ టైం ఉద్యోగాలు లీగల్ అని, క్యాంపస్ బయట చేసే ఉద్యోగాలు లీగల్ కాదని ఈ నిబంధనను మాత్రమే కఠినతరం చేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు సంబంధించిన ఎఫ్ఎన్, ఓపీటీ, సీపీటీ వంటి రూల్స్ ఏవీ మారలేదని తెలిపారు. గ్లోబల్ ట్రీ ఫౌండర్ శుభకర్ మాట్లాడుతూ అమెరికా యూనివర్సిటీలలో చదువుకోవాలని విద్యార్థులు తొలిసారి వీసా ఇంటర్వ్యూలకు హాజరవుతున్న విద్యార్థులు కొన్ని మెళకువలు, కొంత సబ్జెక్ట్ నాలెడ్జ్‌తో వీసాలను సులభంగా పొందవచ్చునని అన్నారు. వీసా పొందేందుకు అవసరమైన మెళకువలను కూడా ఆయన వివరించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మేకిన్ అమెరికా నినాదం వల్ల వేలాది మంది మన విద్యార్థులకు సైతం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. ఈ సందర్భంగా వందకుపైగా ప్రఖ్యాత యూనివర్సిటీల ప్రతినిధులతో విద్యార్థుల సందేహాలు నివృత్తి చేస్తున్నట్లు గ్లోబల్ ట్రీ సీఈవో శ్రీకర్ తెలిపారు. ఏ యూనివర్సిటీల్లో స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నారో, వసతులు, అందిస్తున్న కోర్సుల గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు.

## సిటీ కమిషనరేట్‌లో పదవీ విరమణలు..

**ఘనంగా సత్కరించిన సిపి సివి ఆనంద్..**



**పంజగుట్ట, జనవరి 31(ప్రభాతవార్త):**

హైదరాబాదు సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పదవి విరమణ పొందుతున్న ఇరవై ఐదు మంది పోలీసు అధికారులను.సివి ఆనంద్ , ఐపిఎస్ డిజి, కమిషనర్ ఆఫ్ పోలీసు, హైదరాబాదు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పదవి విరమణ వీడ్కోలు సమావేశం లో.సివి ఆనంద్ , ఐపిఎస్ కమిషనర్ ఆఫ్ పోలీసు, హైదరాబాదు మాట్లాడుతూ అందరికి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఇంత సుదీర్ఘ కాలం పాటు వీరికి సహకరించిన వారి కుటుంబ సభ్యులందరి కి కూడా ధన్యవాదములు. పదవీ విరమణ తర్వాత ఆరోగ్యకరమైన మరియు సంతృప్తికరమైన జీవితాన్ని గడపడానికి వీరిని ప్రోత్సహిస్తూ కుటుంబ సభ్యులు సహకరించాలని కోరారు. మీరు మీ కుటుంబము గురించి ఏదో ఒకటి చూస్తుండాలి అన్నారు. మనము ప్రతి రోజు ఏదో ఒక పని చేయటము వలన ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. రిటైర్‌మెంట్ అనంతరం ఆ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగి లిన శేష జీవితం మీ కుటుంబంతో సంతోషంగా గడపాలని తెలిపారు. మీరు పోలీసు శాఖకు అందించిన సేవలు మరవలేని వని వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో . ఉమా కాంత్, జెఎట, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు యన్. శంకర్ రెడ్డి , సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అధికారులకు సవాల్‌గా మారిన గుర్రపు డెక్క..

**నిజాంపేట్, జనవరి 31, ప్రభాతవార్త**

గుర్రపు డెక్క.. ఇప్పుడిది మున్సిపల్ అధికారులకు సవాల్‌గా మారింది. తొలగించడం, కొద్ది రోజులకే మళ్లీ పుట్టుకురావడం, ఇదే తంతుగా మారింది. ఒకవైపు గుర్రపుడెక్కతో జలవనరులు కాలుష్య కాసారాలుగా మారడంతో పాటు దోమల వ్యాప్తికి ఆవాసంగా మారుతోంది. చెరువు చుట్టుపక్కల ప్రాంతాలైన జర్నలిస్ట్ కాలనీ, బండారి లేఅవుట్, సాయినగర్, రాజీవ్‌హకల్ప తదితర ప్రాంత ప్రజలు దోమల స్వైరవిహారం చేస్తుండడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు.

**లక్షలు వెచ్చిస్తున్నా ఫలితమేదీ..**

గుర్రపుడెక్క తొలగింపు కోసం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రతియేటా లక్షల రూపాయలు వెచ్చిస్తోంది. అలా తొలగిస్తున్నారో లేదో, కొన్ని నెలలకే మళ్లీ చెరువు అంతా వ్యాపించడం షరా మామూలైంది. గతంలో గుర్రపుడెక్కను శాశ్వతంగా నిర్మూలించేందుకు అవసరమైన రసాయనాలు వాడేవారు. అయితే సదరు రసాయనాల కారణంగా జలచరాలతో పాటు చెరువులో నీటి కోసం దిగే మూగ జీవాల ఆరోగ్యానికి హానికరంగా మారుతుందన్న వార్తల నేపథ్యంలో నేరుగా గుర్రపు డెక్కను తొలగించే ప్రక్రియ చేపడుతూ వస్తున్నారు. అయితే మళ్ళీ వ్యాపించకుండా ప్రత్యామ్నాయ చర్యల గురించి అధికారులు ఆలోచించడం లేదన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఫలితంగా యధా రాజా తథ ప్రజ అన్న రీతిలో గుర్రపుడెక్క వ్యాపిస్తూ మళ్ళీ మళ్లీ అధికారులకు సవాల్ విసురుతూనే ఉంది. అటు కాలుష్యం ఇటు దోమల విజృంభణ, గుర్రపు డెక్క కారణంగా చెరువు మొత్తం కాలుష్యమయంగా మారింది. ఇప్పటికే నివాస భవనాలకు సంబంధించి డ్రైనేజీ మొత్తం ఈ చెరువులోకి కలపగా, కొత్తగా గుర్రపుడెక్క తోడవడంతో కాలుష్యకాసారంగా మారింది. దీనికి దోమల విజృంభణతో చుట్టుపక్కల కాలనీ ప్రజలకు కంటి మీద కునుకులేకుండా పోతోంది. ఎక్కడ విష జ్వరాల బారిన పడతామేమోనన్న భయాందోళనతో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఫాగింగ్ ప్రక్రియ కూడా జరుపుతున్న దాఖలాలు లేవు. ఎప్పుడో ఒకసారి అలా వచ్చి వెళ్తూ రికార్డుల్లో చూపించుకోవడమే తప్ప పూర్తిస్థాయిలో దోమల నివారణకు ఫాగింగ్ జరగడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసలు ఎప్పుడు వస్తున్నారు, ఎప్పుడు వెళ్తున్నారో కూడా ఆయా కాలనీల ప్రజలకు అంతుచిక్కడం లేదు.

దీంతో దోమల బెడద తో ఇంటి నుంచి బయటకు రావాలంటేనే ప్రజలు జంకుతున్నారు. సాయంత్రం ఆరుఅయ్యిందంటే చాలు తలుపులన్నీ మూసివేసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. మున్సిపల్ అధికారులు గుర్రపు డెక్క తొలగింపుపై దృష్టిసారించడంతో పాటు దోమల నివారణకు క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయా లని ప్రజలు కోరుతున్నారు.

## బడుగులకు దక్కిన గౌరవం పద్మశ్రీ

**-బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాసగౌడ్**



మందకృష్ణ మాదిగను అభినందిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

**ముషీరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:**

మందకృష్ణమాదిగకు పద్మశ్రీ అవార్డు రావటం బడుగులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస గౌడ్ అన్నారు. శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం నాయకులు, బీసీ కుల సంఘాల జేఏసీ నాయకులు అంబర్‌పేటలోని మందకృష్ణ నివాసంలో ఆయనను కలసి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఎత్తిన జెండా దించకుండా తాను నమ్మిన సిద్ధాంతం కోసం కడదాకా పోరాడుతున్న మందకృష్ణ మాదిగకు కేంద్రం పద్మశ్రీ ప్రకటించటం అభినందనీయమని కొనియాడారు. ఇటువంటి అత్యున్నత పురస్కారాలు సామాజిక ఉద్యమాలు చేస్తున్న వారికి మరింత ప్రోత్సాహకరంగా ఉండటమే కాకుండా భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. మందకృష్ణకు ఈ పురస్కారం ప్రకటించిన భారత ప్రధాని మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జేఏసీ ఛైర్మన్ కుందారం గణేష్‌చారి, కన్వీనర్ బాలగోని బాలరాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి భూదాని సదానందం పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్, బిజెపి నాయకులు అరెస్టు



బిఆర్ఎస్ మహిళా నాయకురాలు శాంతిదేవిని హౌజ్ అరెస్ట్ చేసిన పోలీసులు

**బేగంబజార్, జనవరి 31ప్రభాతవార్త:**

గోషామహల్ పోలీస్‌స్టేడియంలో ఉస్మానియా ఆసుపత్రి కొత్త దవాఖానా పనుల శంఖుస్థాపన భూమి పూజకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అడ్డుకుంటామని బిఆర్ఎస్, బిజెపి నాయకులు, బస్తీవాసులు చెప్పడంతో ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు బిఆర్ఎస్, బిజెపి, బస్తీవాసులను పోలీసులుహౌజ్ అరెస్ట్‌లు చేశారు. బిఆర్ఎస్ నాయకురాలు శాంతిదేవి, ప్రేమ్‌కుమార్ అగర్వాల్ ను పోలీసులు ముందు చర్యగాహౌజ్ అరెస్ట్ చేశారు. బిజెపి నాయకులు గోషామహల్ స్టేడియం వరకు రాగ వెంటనే అక్కడ టాస్క్ ఫోర్స్ లువారిని అదుపులోకి తీసుకుని బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెళ్లిన తరువాతసొంత పూచికత్తుపై బేగంబజార్ పోలీసులు విడుదల చేశారు. బేగంబజార్, షాహినాయత్‌గంజ్, మంగళ్‌హాట్, సుల్తాన్‌బజార్, అబిడ్స్ పోలీసులు ముందుస్తు చర్యగా ఆయా స్టేషన్ల పరుధులో ఉన్న బిజెపి, బిఆర్ఎస్ నాయకులను హౌజ్ అరెస్ట్ చేశారు. చాక్నవాడి, హిందీనగర్, గోషామహల్ పరిసర ప్రాంతాల ప్రజలను, ఆందోళనకారులను అదుపులోకి తీసుకోవడం కనిపించింది. అడుగుగునా పోలీసుల వలయంగా ఏర్పడ్డారు.

## ఘనంగా శ్రీ వాసవిమాత ఆత్మార్పణా పూజలు

**కుత్బుల్లాపూర్, జనవరి 31 ప్రభాతవార్త**

ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ ఆత్మార్పణా దినోత్సవం చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్యసంఘ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు జూలూరు విజయ్ గుప్తా, ప్రధానకార్యదర్శి మహంకాళీ ప్రభురాజ్ గుప్తా, కోశాధికారి ఇల్లెందుల కృష్ణకుమార్ గుప్తాల నాయత్వంలో లోకమాత, జగన్మాత, శ్రీ కన్యకాపరమేశ్వరీ ఆత్మార్పణ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు గోపారపు మురళీధర్ గుప్తా, జూలూరు వీరేందర్‌గుప్తా, సిద్ధిరాములుగుప్తా, సల్యప్రసాద్‌గుప్తా, ఇడుపుల కృష్ణమూర్తి, బెజగం రాజుగుప్తా, బల్సాని రమేశ్‌గుప్తా, కిరణ్‌కుమార్ గుప్తా, రైస్‌షాప్ రమేశ్‌గుప్తా, ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, భద్రయ్యగుప్తా, గురువయ్యగుప్తా, చేపూరి జగదీశ్వర్‌గుప్తా, మహంకాళీ శ్రీనివాస్‌గుప్తా, రాజుగుప్తా, చామల రాజుగుప్త, రవి గుప్తా, ఎలక్ట్రానిక్స్ రాజయ్యగుప్తా, మహిళా ప్రతినిధులు సంధ్యారాణి, పద్మావతి, శ్రవంతి, సంధ్య, రాజలక్ష్మి, సరోజమ్మ, అనిత, సంధ్య, లలిత, శోభ,. పవిత్ర, రాజలక్ష్మి, భాగ్యలక్ష్మి, వనజల ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహించారు.

**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE; RANGAREDDY AT: L.B NAGAR**

O.S. No. 1124 of 2018

Between:
**D. Venkateshwar Reddy** ....Petitioner/Plaintiff

AND

**Ameena Begum & Others.** ....Respondent/Defendant

To,

1. **Jelaani Fatima W/o Late Mohd Noor Uddin**, R/o H. No 18-8-450/A/2, Edi Bazar, Hyderabad District.
2. **Mohd Qader Mohi Uddin S/o. Late Mohd Noor Uddin**, R/o H No 18-8-450/A/2, Edi Bazar, Hyderabad District.
3. **Atiya Fatima D/o. Late Mohd Noor Uddin**, R/o 18-8-450/A/2, Raza Nagar, Near Unique School, Edi Bazar, Hyderabad District.
4. **Mohd Moinuddin S/ o Late Nizamuddin**, R/o. H. No. 12-2-418/3/20, Silver Rock Apartments, Viswas nagar Colony, Gudimalkapur, Hyderabad District.
5. **Mahaboob Bee D/o. Kareemuddin, W/o late. Mohd. Osman**, R/o. H. No. 19-3-301/60, Jahanuma, Old city, Hyderabad District.
6. **Mohd. Abdul Jabbar S/o. Late Gafoor Bee & Mohd. Abdul Raheem**, R/o H.No. 10-6-319/92 and 99, 1st Lancer, Hyderabad District.
7. **Mohd Abdul Khadeer S/o. Late Gafoor Bee & Mohd. Abdul Raheem** R/o. H. No.10-6-319/92 and 90, 1st Lancer, Hyderabad District.
8. **Rayees Pasha S/o. Md. Hameenuddin**, R/o. H No 18-8-610, Kummarivadi Colony, Edi Bazaar. Old city, Hyderabad District.
9. **Smt. Shamshunnisa Begum D/o Md Hameeduddin**, R/o: H No 18-8-610, Kummarivadi Colony, Edi Bazaar, Old city, Hyderabad District.
10. **Sri. Pitchi Reddy S/o Late V.Nagi Reddy**, R/o: 501, Jyothi Heaven, Plot No.59.Srinagar Colony, Hyderabad District.
11. **Smt. K. Jeevan Prabha W/o. Sri. K. Nagi Reddy**, R/o: Plot No.27, Road No.86, Jubilee Hills, Hyderabad District.
12. **Sri. M.V. Shekar Reddy S/o. M. Dastagiri Reddy**, R/o: H.No. 12-5-64, Plot No.207, S.P. Nagar, Moosapet, Hyderabad District.
13. **Sri. A. Narsimha Reddy S/o. A. Papi Reddy**, R/o: H. No. 16-9-756, Malakpet, Hyderabad District.
14. **Smt. K. Subhadramma W /o. Sri.K.Muralidhar Reddy**, R/o: H.No. 16-9-756, Malakpet, Hyderabad District
15. **Sr. L. Nageshwara Reddy S/o L. Eswara Reddy**, R/o Plot No. 149, Eenadu Colony, Near Vivekananda Nagar Colony, Kukatpally, Hyderabad District.
16. **Smt. Palvai Suvarna W/o. Late P. Krishna Reddy**, R/o: H No 16-11-511/D/371, Shaliana Nagar, Malakpet, Hyderabad District.
17. **Sri. Anumula Krishna Reddy S/o. Late A Narasimha Reddy**, R/o. H. No 3-4-713, Narayanaguda, Hyderabad District.
18. **Nallavelli Manasa D/o. Sri. Janardhan Reddy**, R/o. H.No.2-2-20/8/2, Laxmi Nilavam, D.D. Colony,Bagh Amberpet, Hyderabad District.
19. **Smt. Kavitha Aluka W/o. Narender Reddy Aluka**, R/o. H.No.3-4-450, Kacheguda, Hyderabad District
20. **Sri. Kallu Rajeshwar Reddy S/ o. K. Pratap Reddy**, R/o. Plot No.22, Hasthinapuram Near Santhoshi Mata Temple, Hyderabad District
21. **Eluka Sridhar Reddy S/o. E. Janardhan Reddy**, R/o. Flat No.404, Royal Keertana Appts. Narayanaguda, Hyderabad District.
22. **Kalla Neerajakshi W /o. Patlavat Peerya**, R/o. Plot Nos. 17 and 18, Flat No.204, Shantha Sai Towers, Balaji Hills,Hyderabad District
23. **Talusani Sanjeeva Reddy S/o. Narsimha Reddy**, R/o.H.No.3-4-450, Flat No.502, Royal Keerthana Apartments, Street No.1, Beside R.B.V.R.R. Womens Hostel, Narayanaguda, Hyderabad District.
24. **M/S. Orange Projects**,Having its office at Plot No.17, H. No 3-9-626/4. Pragathi Nagar, Masoorabad, Vanasthalipuram, L.B. Nagar,Hyderabad- District Rep. by Its Managing Partner Teegala Narsi Reddy S/o. T Shamba Reddy, R/o: Flat No.201, of Meghna Residency, 6-3-345/1, Road No., Banjara Hills, Hyderabad and its Working Partner Karnati Srinivas S/o. K. Lingaiah, R/o. Flat No.10f Sai Enclave, Reddy Colony, Miryalaguda, Nalgonda District.
25. **L. Nageswara Reddy S/o. L. Eswara Reddy** R/ o: Plot No. 149, Eenadu Colony, Near Vivekanand Nagar Colony, Kukatpally. Hyderabad District.
26. **T. Ramesh Reddy S/o. T. Ramachandra Reddy**, R/o: A-37, D.D. Colony, Bagh Amberpet, Hyderabad District.
27. **Smt. Sudini Parijatha W/o. S.Padma Reddy**, R/o: H. No. 16-11-511/D/371, Shalivahana Nagar, Malakpet, Hyderabad District.
28. **Padavala Kalidas Prasad S/o. Late P. Nannaiah**, R/o No.6-6-403/3, Gandhi Nagar, Behind Pragatools Ltd, Hyderabad District
29. **B. Latha Sree W/o. B. Srinivas Reddy**, R/o: H.No.1-12-5/2, J. J.Nagar, Behind Reliance Fresh, Alwal Secunderabad, Hyderabad District
30. **Sri.N.Venu Gopal Reddy S/o N.Anji Reddy**, R/o.Plot No.34, Flat No.403, MNC Homes, Sama Saraswathi Nagar, Kharmanghat, Hyderabad District
31. **A. Bharathi W/o. A. Sudharkar Rao** , R/o: Plot No.168 , Street No.8, Ravindra Nagar, Habsiguda, Uppal, Hyderabad District
32. **Alleneni Sudhakar Rao S/o. Venkat Rao**, R/o: H.No.7-85/ 203, Scientist Colony, Nacharam, Hyderabad District.

......Defendant No. 25,26,28,32,50,55, 57,71,72,94,99,101,102,103,104,105 106,110,117,118,120,123,133,137,1 43,144,145,160,161,165,168, &171

**PUBLIC NOTICE**

Please to take notice in the above captioned matter i.e., O.S No.1124 of 2018. My client has filed a petition under Order 26 Rule 1 R/w Section 151 C.P.C, seeking Suit for Partition and Separate possession against you and you arrayed as Defendants in the above said suit.

Please take notice that the said case is posted to **12.02.2025** for your appearance and hearing and you hereby directed to appear either in person or through advocate along with related documents, if any, at 10:30 am, before the ***Hon'ble III Additional District Judge, Ranga Reddy: At L.B Nagar***. Failing which you may be set ex-parte and the matter will be decided in your absence and same is binding on you.

**(By order of the Hon'ble III Additional District Judge, Ranga Reddy: At L.B Nagar.)**

**R. ANURAG**
**SINDE MOHAN, Advocates**
H. No. 5-8-342, Flat No. 402, Govindu Marvel, Vamsiram Homes, Chirag, Ali Lane, Abids, Hyderabad-500001
**# 9849953939**

**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE; RANGAREDDY AT: L.B NAGAR**

I.A.NO. 902 of 2018
IN
O.S. No. 1124 of 2018

Between:
**D. Venkateshwar Reddy** ....Petitioner/Plaintiff

AND

**Ameena Begum & Others.** ....Respondent/Defendant

To,

1. **Jelaani Fatima W/o Late Mohd Noor Uddin**, R/o H. No 18-8-450/A/2, Edi Bazar, Hyderabad District.
2. **Mohd Qader Mohi Uddin S/o. Late Mohd Noor Uddin**, R/o H No 18-8-450/A/2, Edi Bazar, Hyderabad District.
3. **Atiya Fatima D/o. Late Mohd Noor Uddin**, R/o 18-8-450/A/2, Raza Nagar, Near Unique School, Edi Bazar, Hyderabad District.
4. **Mohd Moinuddin S/ o Late Nizamuddin**, R/o. H. No. 12-2-418/3/20, Silver Rock Apartments, Viswas nagar Colony, Gudimalkapur, Hyderabad District.
5. **Mahaboob Bee D/o. Kareemuddin, W/o late. Mohd. Osman**, R/o. H. No. 19-3-301/60, Jahanuma, Old city, Hyderabad District.
6. **Mohd. Abdul Jabbar S/o. Late Gafoor Bee & Mohd. Abdul Raheem**, R/o H.No. 10-6-319/92 and 99, 1st Lancer, Hyderabad District.
7. **Mohd Abdul Khadeer S/o. Late Gafoor Bee & Mohd. Abdul Raheem** R/o. H. No.10-6-319/92 and 90, 1st Lancer, Hyderabad District.
8. **Rayees Pasha S/o. Md. Hameenuddin**, R/o. H No 18-8-610, Kummarivadi Colony, Edi Bazaar. Old city, Hyderabad District.
9. **Smt. Shamshunnisa Begum D/o Md Hameeduddin**, R/o: H No 18-8-610, Kummarivadi Colony, Edi Bazaar, Old city, Hyderabad District.
10. **Sri. Pitchi Reddy S/o Late V. Nagi Reddy**, R/o: 501, Jyothi Heaven, Plot No.59.Srinagar Colony, Hyderabad District.
11. **Smt. K. Jeevan Prabha W/o. Sri. K. Nagi Reddy**, R/o: Plot No.27, Road No.86, Jubilee Hills, Hyderabad District.
12. **Sri. M.V. Shekar Reddy S/o. M. Dastagiri Reddy**, R/o: H.No. 12-5-64, Plot No.207, S.P. Nagar, Moosapet, Hyderabad District.
13. **Sri. A. Narsimha Reddy S/o. A. Papi Reddy**, R/o: H. No. 16-9-756, Malakpet, Hyderabad District.
14. **Smt. K. Subhadramma W /o. Sri.K.Muralidhar Reddy**, R/o: H.No. 16-9-756, Malakpet, Hyderabad District
15. **Sr. L. Nageshwara Reddy S/o L. Eswara Reddy**, R/o Plot No. 149, Eenadu Colony, Near Vivekananda Nagar Colony, Kukatpally, Hyderabad District.
16. **Smt. Palvai Suvarna W/o. Late P. Krishna Reddy**, R/o: H No 16-11-511/D/371, Shaliana Nagar, Malakpet, Hyderabad District.
17. **Sri. Anumula Krishna Reddy S/o. Late A Narasimha Reddy**, R/o. H. No 3-4-713, Narayanaguda, Hyderabad District.
18. **Nallavelli Manasa D/o. Sri. Janardhan Reddy**, R/o. H.No.2-2-20/8/2, Laxmi Nilavam, D.D. Colony,Bagh Amberpet, Hyderabad District.
19. **Smt. Kavitha Aluka W/o. Narender Reddy Aluka**, R/o. H.No.3-4-450, Kacheguda, Hyderabad District
20. **Sri. Kallu Rajeshwar Reddy S/o. K. Pratap Reddy**, R/o. Plot No.22, Hasthinapuram Near Santhoshi Mata Temple, Hyderabad District
21. **Eluka Sridhar Reddy S/o. E. Janardhan Reddy**, R/o. Flat No.404, Royal Keertana Appts. Narayanaguda, Hyderabad District.
22. **Kalla Neerajakshi W /o. Patlavat Peerya**, R/o. Plot Nos. 17 and 18, Flat No.204, Shantha Sai Towers, Balaji Hills,Hyderabad District
23. **Talusani Sanjeeva Reddy S/o. Narsimha Reddy**, R/o.H.No.3-4-450, Flat No.502, Royal Keerthana Apartments, Street No.1, Beside R.B.V.R.R. Womens Hostel, Narayanaguda, Hyderabad District.
24. **M/S. Orange Projects**,Having its office at Plot No.17, H. No 3-9-626/4. Pragathi Nagar, Masoorabad, Vanasthalipuram, L.B. Nagar,Hyderabad- District Rep. by Its Managing Partner Teegala Narsi Reddy S/o. T Shamba Reddy, R/o: Flat No.201, of Meghna Residency, 6-3-345/1, Road No., Banjara Hills, Hyderabad and its Working Partner Karnati Srinivas S/o. K. Lingaiah, R/o. Flat No.10f Sai Enclave, Reddy Colony, Miryalaguda, Nalgonda District.
25. **L. Nageswara Reddy S/o. L. Eswara Reddy** R/ o: Plot No. 149, Eenadu Colony, Near Vivekanand Nagar Colony, Kukatpally. Hyderabad District.
26. **T. Ramesh Reddy S/o. T. Ramachandra Reddy**, R/o: A-37, D.D. Colony, Bagh Amberpet, Hyderabad District.
27. **Smt. Sudini Parijatha W/o. S.Padma Reddy**, R/o: H. No. 16-11-511/D/371, Shalivahana Nagar, Malakpet, Hyderabad District.
28. **Padavala Kalidas Prasad S/o. Late P. Nannaiah**, R/o No.6-6-403/3, Gandhi Nagar, Behind Pragatools Ltd, Hyderabad District
29. **B. Latha Sree W/o. B. Srinivas Reddy**, R/o: H.No.1-12-5/2, J. J.Nagar, Behind Reliance Fresh, Alwal Secunderabad, Hyderabad District
30. **Sri.N.Venu Gopal Reddy S/o N.Anji Reddy**, R/o.Plot No.34, Flat No.403, MNC Homes, Sama Saraswathi Nagar, Kharmanghat, Hyderabad District
31. **A. Bharathi W/o. A. Sudharkar Rao** , R/o: Plot No.168 , Street No.8, Ravindra Nagar, Habsiguda, Uppal, Hyderabad District
32. **Alleneni Sudhakar Rao S/o. Venkat Rao**, R/o: H.No.7-85/ 203, Scientist Colony, Nacharam, Hyderabad District.

......Respondent/Defendant No. 25,26,28,32,50,55, 57,71,72,94,99,101,102,103,104,105 106,110,117,118,120,123,133,137,1 43,144,145,160,161,165,168, &171

**PUBLIC NOTICE**

Please to take notice in the above captioned matter i.e., O.S No.1124 of 2018. My client has filed a petition under Order 26 Rule 1 R/w Section 151 C.P.C, seeking Suit for Partition and Separate possession against you and you arrayed as Respondents in the above said IA in suit.

Please take notice that the said case is posted to **12.02.2025** for your appearance and hearing and you hereby directed to appear either in person or through advocate along with related documents, if any, at 10:30 am, before the ***Hon'ble III Additional District Judge, Ranga Reddy: At L.B Nagar***. Failing which you may be set ex-parte and the matter will be decided in your absence and same is binding on you.

**(By order of the Hon'ble III Additional District Judge, Ranga Reddy: At L.B Nagar.)**

**R. ANURAG**
**SINDE MOHAN, Advocate**
H. No. 5-8-342, Flat No. 402, Govindu Marvel, Vamsiram Homes, Chirag, Ali Lane, Abids, Hyderabad-500001
**# 9849953939**

## జాతీయ కాపు సంఘం జిల్లా అధ్యక్షులుగా గంధం రవి కేశవ నాయుడు



గంధం రవి కేశవ నాయుడిని సన్మానిస్తున్న కాపు సంఘం నాయకులు

**మలక్ పేట ,జనవరి 31, ప్రభాతవార్త:** జాతీయ కాపు సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా గంధం రవి కేశవ నాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు కాపు సంఘం వ్యవస్థాపకులు, అధ్యక్షులు కర్ణ మురళి కృష్ణ నాయుడు నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. జాతీయ కాపు సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన గంధం రవి కేశవ నాయుడుని పలువురు నాయకులు కలిసి పుష్పగుచ్చాలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రవి కేశవ నాయుడు మాట్లాడుతూ కాపు కులస్తులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అందరి సహాయ, సహకారాలతో తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నెరవేరుస్తామని తెలిపారు. కాపు కులస్తుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

### ముందస్తు అడ్మిషన్లు ప్రారంభించిన కార్పొరేట్ స్కూలు,కాలేజీల పై చర్యలు తీసుకోవాలి : శివకుమార్ గౌడ్

**తుర్కయంజాల్ జనవరి 31 ప్రభాతవార్త :** ముందస్తు అడ్మిషన్లు ప్రారంభించిన కార్పొరేట్ స్కూలు,కాలేజీల పై చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పి. శివకుమార్ గౌడ్ పత్రిక ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా కార్పొరేట్ స్కూల్లో కాలేజీలో వసంత పంచమి పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షిస్తూ వింత వింత ఆఫర్లతో వారిని మభ్య పెడుతున్నారనీ అన్నారు. అకాడమిక్ సంవత్సరం పూర్తి కాక ముందే ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ఇలాంటి కార్పొరేట్ స్కూలు కాలేజీలపై చట్టపరమైన చర్యలు తీసుకొని వెంటనే వాటి గుర్తింపు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. సామాజిక సేవా దృక్పథంతో నడిపించాల్సిన పాఠశాలలు కాలేజీలు ఇవాళ కేవలం ధనార్జన ధ్యేయంగా పనిచేస్తున్నాయని అన్నారు. విద్యా హక్కు చట్టాన్ని పూర్తిగా విస్మరించి వాటి నియమ, నిబంధనలను తుంగలో తొక్కుతూ ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు వివరి స్తున్నారని వారు అన్నారు. ఆకర్షణీయమైన బంపర్ ఆఫర్ల పేరుతో విద్యార్థులను మోసం చేస్తూ వారి తల్లిదండ్రుల నుండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారనీ తెలిపారు. కావున వెంటనే విద్యా శాఖ అధికారులు మొద్దు నిద్ర వీడి తక్షణమే తనిఖీలు చేపట్టి ఇలాంటి కార్పొరేటర్ స్కూళ్లు, కాలేజీలపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అఖిలభారత యువజన సమాఖ్యగా వారు డిమాండ్ చేశారు.

### రహదారి భద్రత పట్ల అవగాహన పెంచుకోవాలి : అమర్‌నాథ్



సదస్సులో మాట్లాడుతున్న ఆర్టీవో అమర్‌నాథ్

**ఎల్.బి.నగర్, జనవరి 31 ప్రభాతవార్త:** రహదారి భద్రత పట్ల ప్రతిఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని నాగోల్ ఆర్టీవో కె.అమర్‌నాథ్ సూచించారు. జాతీయ రహదారి భద్రత మహోత్సవాలలో భాగంగా బండ్లగూడ ఆర్టీసీ డిపోలో కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలకు సమయానికి ముందుగానే వెళితే త్వరగా గమ్యానికి చేరుకుంటారని తెలిపారు. ఏ ప్రాంతానికి వెళ్లాలన్నా సమయానికి ముందుగానే బయలుదేరితే ఎటువంటి సమస్యలు తలెత్తయన్నారు. రోడ్డు దాటే ముందు రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్లేవారు రోడ్డు భద్రతకు సంబంధించిన సూచనలను పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు జాగ్రత్తలే శ్రేయస్కరం అన్నారు. కార్యక్రమంలో ఆర్టిసి డివిఎం జగన్, డిఎం వెంకటేశం, ఎంవిఐలు అనిత, కమల్‌కాంత్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

### నిబంధనలు ఉల్లఘించారని బిఆర్ఎస్ కార్పొరేటర్ల ఫిర్యాదు



జిహెచ్ఎంసి సమావేశంలో వ్యవహరించిన తీరుపై ఫిర్యాదు చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, ఇతర నేతలు

**ఉప్పల్, జనవరి 31 ప్రభాతవార్త :** జిహెచ్ఎంసి కౌన్సిల్ బడ్జెట్ సమావేశంలో విధానపరమైన ఉల్లంఘనలు చేశారని, కార్పొరేటర్లపై అనుచితంగా ప్రవరించారని ఆరోపిస్తూ పలువురు కార్పొరేటర్లు గ్రేటర్ అడిషనల్ కమిషనర్ శివప్రసాద్‌నాయుడుకు ఫిర్యాదు చేశారు. బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు బన్నాల గీత, మన్నె కవితరెడ్డి, సామల హేమ, ఆర్.సునీత, సింధూరెడ్డి, శాంతిరెడ్డి, దీప్యారావు తదితరులు మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశంలో రూ.8440 కోట్ల బడ్జెట్ అమోదం తెలిపారని, అయితే రాజ్యాంగ బద్దంగా వ్యవహరించలేదని ఆరోపించారు. బడ్జెట్ అమోదం చెల్లదని, రాజ్యాంగ పద్దతులకు వ్యతిరేకంగా వ్యవరించారని వారు పేర్కొన్నారు. మార్షల్‌తో బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లను బయటికి పంపించి బిల్లు అమోదం చేసుకున్నారని, దీనిపై విచారణ చేయాలని వారు కోరారు. తమ పార్టీ కార్పొరేటర్లపై దౌర్జన్యంగా వ్యవహరించారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్‌కు టిఎస్‌డబ్లుఆర్‌టిఇఎ మద్దతు



మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌కు మద్దతు ప్రకటిస్తున్న టిఎస్‌డబ్లుఆర్‌టిఇఎ నాయకులు

**ఎల్బినగర్, జనవరి 31 ప్రభాతవార్త:** వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌కు తమ మద్దతును ప్రకటిస్తున్నట్లు తెలంగాణా సాంఘీక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయ మరియు ఉద్యోగుల సంఘం( టి.ఎస్.డబ్లు.ఆర్.టి.ఇ.ఎ) రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ బాలరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. దయాకర్‌లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యారంగంలో 40 సంవత్సరాలుగా ఉపాధ్యాయ సంఘం నాయకుడిగా, ఎమ్మెల్సీగా ఆరు సంవత్సరాల అనుభవం కలిగి ఉండి, ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి, అధ్యాపక, ఆచార్యుల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతూ చట్ట సభల్లో అధ్యాపక, ఆచార్యుల సమస్యలపై పోరాడే పూల రవీందర్‌కు టి.ఎస్.డబ్లు.ఆర్.టి.ఇ.ఎ మద్దతు ప్రకటిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుంది : సినీనటుడు సుమన్



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సినీనటుడు సుమన్, కోమాకుల సదాశివుడు

**ఎల్.బి.నగర్, జనవరి 31 ప్రభాతవార్త:** ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవడం ప్రతి ఒక్కరికి అవసరమని, క్రమశిక్షణతో కూడిన విజయాన్ని తెలంగాణ రాష్ట్రం మొట్టమొదటి సారిగా జనవరి నెలలో సీఎం కప్ పేరిట రాష్ట్రంలో క్రీడలను నిర్వహించిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. విక్టరీ షోటోఖాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ కోమాకుల సదాశివుడు ఆధ్వర్యంలో రూపొందించిన 2025 క్యాలెండర్‌ను మహేష్‌కుమార్‌గౌడ్‌తో పాటు సినీహీరో సుమన్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే క్రీడలలో విద్యార్థులను ప్రోత్సహించడం పట్ల అభినందించారు. సినీనటుడు సుమన్ మాట్లాడుతూ విక్టరీ షోటోకాన్ కరాటే అసోసియేషన్ రాష్ట్రంలోనే కాకుండా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మంచి క్రీడాకారులను తీర్చిదిద్దుతూ ఎస్‌జిఎఫ్, యూనివర్సిటీ గేమ్స్, ఏషియన్ గేమ్స్‌లో క్రీడాకారులు పథకాలను కైవసం చేసుకోవడం పట్ల అభినందించారు. తెలంగాణలో సిఎం కప్‌లో కూడా ఈ అసోసియేషన్‌కు చెందిన క్రీడాకారులు గోల్డ్, సిల్వర్ మెడల్ సాధించి క్రీడా స్ఫూర్తిని పెంపొందించారన్నారు. నారాయణ స్కూల్స్ జనరల్ మేనేజర్ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ కరాటేనను గుర్తించే విధంగా కృషి చేస్తున్న పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, కరాటేని ఎంకరేజ్ చేస్తున్న సుమన్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్స్ జనరల్ మేనేజర్ కే.గోపాల్‌రెడ్డి, కూకట్‌పల్లి బ్రాంచ్ ఏజీఎం వేణుగోపాల్, విక్టరీ చోటకార్ కరాటే అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆర్.మల్లికార్జున్‌గౌడ్, సీనియర్ ఇన్స్ట్రక్టర్ యు.శ్రీనివాస్ ఎం.వెంకటేష్ , కొయ్యడ ప్రసాద్ గౌడ్, బండి రామకృష్ణగౌడ్, భార్గవ్ పాల్గొన్నారు.

## అనుభవాన్ని, నైపుణ్యాన్ని అధికారులు స్పూర్తిగా తీసుకోవాలి : సిపి సుధీర్ బాబు



పదవీ విరమణ పొందిన రాచకొండ పోలీసు అధికారులను సత్కరించిన కమిషనర్ పదవీ విరమణ పొందిన ఎస్‌ఓటీ డీసీపీ కె.మురళీధర్

**నేరేడ్‌మెట్, జనవరి 31 ప్రభాతవార్త :** రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో ఎస్ఓటీ డీసీపీగా విధులు నిర్వహిస్తూ శుక్రవారం పదవీ విరమణ పొందిన కె.మురళీధర్ ను సీపీ సుధీర్ బాబు ఐపీఎస్ తన కార్యాలయంలో ప్రత్యేక సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సబ్ ఇన్స్పెక్టర్ గా సర్వీస్ ప్రారంభించి పోలీసు శాఖలోని అన్ని విభాగాలలో వివిధ స్థాయిల్లో సమర్థవంతంగా పనిచేసి తన ప్రతిభాపాటవాలు మరియు చక్కటి పనితీరుతో అంచెలంచెలుగా ఎదిగి డీసీపీ స్థాయికి చేరుకోవడం అభినందనీయం అని పేర్కొన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో పనిచేసే సమయంలో క్షేత్రస్థాయిలో ఎన్నో సంఘర్షణలను, ప్రాణాపాయ పరిస్థితులను ఎదుర్కొంటూ విధులు నిర్వర్తించిన మురళీధర్ నిబద్ధతను సిపి ప్రత్యేకంగా ప్రశంసించారు. ఎన్నో ఏళ్ల పాటు అవిశ్రాంతంగా పోలీసు శాఖలో వివిధ స్థాయిల్లో సమర్థవంతంగా పలు విభాగాలకు నాయకత్వం వహించి, వారి అమూల్యమైన సేవలు అందించినందుకు సీపీ అభినందించారు. అధికారులు అందరూ మురళీధర్ అనుభవాన్ని, నైపుణ్యాన్ని స్పూర్తిగా తీసుకుని పని చేయాలని సూచించారు. డీసీపీ మురళీధర్ తో పాటు ఇదే రోజు పదవీ విరమణ పొందుతున్న ఎల్ బి నగర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ కె.సత్యనారాయణ, భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ డి.కుమారస్వామిలను సీపీ అభినందించారు. తాను భువనగిరిలో పనిచేసే సమయంలో నక్సలైట్లతో అకస్మాత్తుగా జరిగిన ప్రాణాంతక ఎదురుకాల్పుల్లో ధైర్యంగా తనతో పాటు పోరాడిన డి.కుమారస్వామి తెగింపును సీపీ ప్రత్యేకంగా గుర్తుచేసి ప్రశంసించారు. పదవీ విరమణ అనంతరం అందరూ విశ్రాంత జీవితాన్ని కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్ మరియు ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డీసీపీ గారితో వివిధ స్థాయిల్లో, పలు విభాగాల్లో కలిసి పని చేసిన పలువురు అధికారులు వారి అనుభవాన్ని పంచుకున్నారు. వృత్తి పట్ల మురళీధర్ అంకితభావాన్ని, తోటి అధికారులు, సిబ్బందితో వారి స్నేహపూర్వక ప్రవర్తనా శైలిని, సహకార గుణాన్ని, నాయకత్వ లక్షణాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిపి మల్కాజ్గిరి పద్మజ ఐపిఎస్, డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, డిసిపి ఎస్ఓటి 1 రమణారెడ్డి, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్, డిసిపి అడ్మిన్ ఇందిర, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, డిసిపి ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, పలువురు అదనపు డీసీపీలు, ఏసిపిలు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సీహెచ్ భద్రారెడ్డి, కృష్ణారెడ్డి, ఇతర అధికారులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మేయర్‌ను చేసిన సబితమ్మకు జీవితాంతం రుణపడి ఉంటా : దుర్గ దీప్‌లాల్ చౌహాన్



దుర్గ దీప్‌లాల్ చౌహాన్ దంపతులను సన్మానించి జ్ఞాపికను అందజేస్తున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**సరూర్‌నగర్, జనవరి 31 ప్రభాతవార్త:** సాధారణ బంజారా గిరిజన మహిళనైన తనకు రాజకీయ బిక్ష పెట్టి ఏకంగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రథమ పౌరురాలిని (మేయర్‌ను) చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానని తాజా మాజీ మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్ స్పష్టం చేశారు. నగరంలోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీకి చెందిన తాజా మాజీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, చైర్‌పర్సన్లకు సన్మాన కార్యక్రమం జరిగింది. ప్రజా సేవలో ఇటీవల ఐదేళ్ళ పదవీ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అధినాయకత్వం ఆధ్వర్యంలో తెలంగాణ భవన్‌లో వారికి సత్కారం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, జగదీశ్‌రెడ్డి తదితరులతో కలిసి పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ స్వయంగా తాజా మాజీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, చైర్‌పర్సన్లను శాలువాలతో సన్మానించి పార్టీ తరపున జ్ఞాపికలను అందజేశారు.

**సబితమ్మ మేలును మరువం**

అయితే తమకు సన్మానం సందర్భంగా మేయర్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్ మాట్లాడుతూ సామాన్య గృహిణిగా ఉన్న తనను మీర్‌పేట్ కార్పొరేషన్‌కు మేయర్ చేసిన ఘనత సబితమ్మకే దక్కుతుందని అన్నారు. తాను మేయర్ కావడానికి కారకులైన సబితా ఇంద్రారెడ్డికి అదే విధంగా సహకరించిన డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డికి, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డికి, కార్పొరేటర్లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పదవీ లేకున్నా సబితమ్మ వెన్నంటి ఉంటూ ప్రజా సేవ చేస్తామని ఆమె వెల్లడించారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం -ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



సీఎం సహాయనిధి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**నేరేడ్‌మెట్, జనవరి 31 ప్రభాతవార్త :** సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నియోజక వర్గ పరిధిలోని వినాయక నగర్ డివిజన్ కి చెందిన పలువురు అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎమ్మెల్యే గారి ద్వారా దరఖాస్తు చేసుకోవడంతో వైద్య ఖర్చుల నిమిత్తం కిరణ్ కుమార్ 60,000/-, అక్షయ్ యాదవ్ 20,500 రూపాయలు చెక్కులు మంజూరు చేయగా ఎమ్మెల్యే చేతుల మీదుగా బోయిన్ పల్లి క్యాంప్ ఆఫీసులో బాధితులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ సీ.ఎం సంక్షేమ సహాయనిధి పేదలు అనారోగ్యానికి గురైన సమయంలో వారికి ఆపన్న హస్తంలా ఉపయోగపడుతుందని అన్నారు. తన క్యాంపు కార్యాలయంలో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## శ్రీశక్తినగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



పదవీ ప్రమాణ స్వీకారం చేస్తున్న జిల్లెలగూడ శ్రీశక్తినగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

**సరూర్‌నగర్, జనవరి 31 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ శ్రీశక్తినగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నికైంది. కాలనీ సర్వ సభ్య సమావేశం నిర్వహించి ఎన్నికలను జరపగా కొత్త కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ గౌరవాధ్యక్షునిగా ధ్యాసాని సుధాకర్‌రెడ్డి, అధ్యక్షునిగా వి.దామోదర్‌రెడ్డి, ఉపాధ్యక్షునిగా బి.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఆర్.వినోద్‌కుమార్, కోశాధికారిగా బి.రాజలింగం, సంయుక్త కార్యదర్శిగా చింతపట్ల జ్ఞానేశ్వరచారి, కె.రవీందర్, ఆర్.సురేష్, కిశోర్ కార్వే, లింగారెడ్డి, అజయ్‌కుమార్, రూప, శిరీష, మేఘన, భూపేన్ పటేల్, శివకుమార్, రాజ్‌కుమార్, గంప శ్రీనివాస్, శ్రీనివాస్ యాదవ్, అఖిలేష్ గౌడ్, పిచ్చిరెడ్డి, చిన్న స్వామి, రామచంద్రరావు, వాసుదేవాచారిలు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయా్యరు. ఎన్నిక అనంతరం నూతన కార్య వర్గం వారు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘటితంగా ఉంటూ కాలనీ వాసులను కలుపుకొని కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.

### జెనిగె అడువమ్మ కాలనీ అసోసియేషన్ బోర్డు ప్రారంభం



కాలనీ బోర్డును ప్రారంభిస్తున్న చల్లా నర్సింహారెడ్డి, జిల్లెల నరేందర్‌రెడ్డి

**సరూర్‌నగర్, జనవరి 31 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 17వ డివిజన్ జిల్లెలగూడ ఆర్‌సిఐ రోడ్డులోని జెనిగె అడువమ్మ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నామకరణ బోర్డును శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ పెద్దలైన తెలంగాణ స్టేట్ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, సరూర్‌నగర్ మాజీ జడ్పీటిసి, సీనియర్ నాయకుడు జిల్లెల నరేందర్‌రెడ్డిలు స్థానికులతో కలిసి కాలనీ అసోసియేషన్ బోర్డును ప్రారంభించారు. జెనిగె మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లెలగూడ మాజీ ఎంపిటిసి పోరెడ్డి భాస్కర్‌రెడ్డి, జిల్లెలగూడ టెంపుల్ మాజీ ధర్మకర్త కొత్త జనార్ధన్‌రెడ్డి, మల్లెల నరేందర్‌రెడ్డి, మల్లెల రాజేందర్‌రెడ్డి, బొడ్డు సత్తయ్య, జెనిగె జంగయ్యలతో పాటు ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బిస్టేడియం సభ విజయవంతం చేయండి -మంద కృష్ణ మాదిగ



ఉప్పల్ చౌరస్తాలో మంద కృష్ణమాదిగకు స్వాగతం పలుకుతున్న ఎంఆర్‌పిఎస్ నేతలు

**ఉప్పల్, జనవరి 31 ప్రభాతవార్త :** వెయ్యి గొంతులు, లక్ష డప్పులు కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 7వ తేదిన ఎల్బిస్టేడియంలో జరిగే బహిరంగ సభకు భారీఎత్తున తరలిరావాలని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహిత మంద కృష్ణ మాదిగ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం వరంగల్ పర్యటనకు వెళుతున్న ఆయనకు ఉప్పల్ చౌరస్తాలో పలువురు ఎంఆర్‌పిఎస్ నేతలు భారీ ఎత్తున డప్పులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న భారీ ఎత్తున బహిరంగసభ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎంఆర్‌పిఎస్ నాయకులు వి.బి.నరసింహ్, బొల్లం లక్ష్మణ్, మారపాక సాయిలు, రాంచర్ల బలరామ్, శామీర్‌పేట చంద్రయ్య, డా.అంతగల్ల అశోక్, ఎం.రాంచందర్, పల్లె నర్సింగ్ రావు, రాములు, పల్నాటి కృష్ణయ్య, చింతల అయిలయ్య, వేముల పాపయ్య, నర్సింగ్‌రావు, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

### యూత్ ఫర్ ఇంపాక్ట్‌పై విద్యార్థులకు అవగాహన



యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సులో పాల్గొన్న ప్రిన్సిపల్ డా.విజయ్‌కుమార్, జె.విశ్వనాద్ తదితరులు

**ఉప్పల్, జనవరి 31 ప్రభాతవార్త :** యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ కార్యక్రమంపై బుధవారం ఉప్పల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళావాలలో ఎన్ఎస్ఎల్ వాలంటీర్లు, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా.కె.విజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలోజె.విశ్వనాథకుమార్ సమన్వయకర్తగా వ్యవహిరంచారు. ఔత్సాహిక విద్యార్థులకు ప్రోత్సహం కల్పించేఉందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అవార్డులు అందజేస్తారని తెలిపారు. వైఎఫ్ఎస్ఐ పోర్టల్‌లో విద్యార్థులు అత్యధిక సంఖ్యలో నమోదు చేసుకోవాలని, సమాజ అభ్యున్నతికి యువత కొత్త ఆలోచనలు, అవిష్కరణలు పంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వంశీకృష్ణ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.రవిప్రసాద్, ఐడిసి కన్వీనర్ డా.సత్యనారాయణ, డా.ఎస్.రాజశ్రీ, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

### ఉప్పల్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**ఉప్పల్, జనవరి 31 ప్రభాతవార్త :**

ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఎఇ ఎం.నిఖిల్ తెలిపారు. ఉప్పల్ 11 కెవి ఎగ్‌డ్ ఫీడర్ పరిధిలో స్టేడియం రోడ్డు, ఐడిఏ, స్ట్రీట్‌నెం.8, ఉప్పల్ స్టేడియం, సెంట్రల్ ఇనిస్ట్యూట్ తదితర ప్రాంతాల్లో ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. అదే విధంగా ఉప్పల్ భగాయత్ పరిధిలోని విజయపురికాలనీ, ఉప్పల్ భగాయత్, సాయిబాబాకాలనీ, సరస్వతికాలనీ, సర్వే కాలనీ, ఆర్‌టిఏ ఆఫీసు తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించాలని కోరారు.

### ఘనంగా ఇన్నోవిజన్ 2025 కార్యక్రమం



విద్యార్థులు తయారుచేసిన నమూనాలను పరిశీలిస్తున్న అతిథులు

**హయత్‌నగర్, జనవరి 31 ప్రభాతవార్త:** విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకుని భవిష్యత్తులో దేశాభివృద్ధితో కీలకపాత్ర వహించాలని నారాయణ స్కూల్ తెలంగాణ జనరల్ మేనేజర్ గోపాల్‌రెడ్డి, కోర్‌డీన్ వెంకట్‌రెడ్డి అన్నారు. హయత్‌నగర్‌లోని నారాయణ కోస్కూల్‌లో ఇన్నోవిజన్ 2025 సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ... పోటీ ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ఎంచుకున్న రంగాలలో నైపుణ్యాన్ని పెంచుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరిశ్రమల నుంచి వచ్చే పనికిరాని నీటిని త్రాగునీటిగా మార్చే యంత్రాన్ని, విండ్ ఎనర్జీ, చంద్రయాన్-3 మిషన్, ప్రొటెక్షన్ ఆఫ్ హైవోల్టేజీ, గుండె, ఊపిరితిత్తులు, కాలేయం, మెదడు పనిచేసే విధానాన్ని, గణిత, రసాయన శాస్త్రాలలో ప్రయోగాలు, వ్యవసాయం, డ్రిప్ ఇరిగేషన్, ఆటోమోబైల్ రంగాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై తయారుచేసిన నమూనాలను ప్రదర్శించారు. అనంతరం ఆయా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు, మెడల్స్ అందించారు. కార్యక్రమంలో నేషనల్ అకాడమిక్ హెడ్ విజయ్, డీన్ మధనాచారి, ఏజీఎం సదాశివుడు, రవీంద్రబాబు, గురునాథం, ప్రిన్సిపల్ సురేష్ పాల్గొన్నారు.

### ప్రజా యుద్ధనౌకకు సామిడి గోపాల్‌రెడ్డి నివాళి

**సరూర్‌నగర్, జనవరి 31 ప్రభాతవార్త:**

మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో శుక్రవారం జరిగిన ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి సందర్భంగా టిపిసిసి ప్రచార కమిటీ సభ్యుడు సామిడి గోపాల్‌రెడ్డి ఆయనకు నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అధికారికంగా జరిగిన కార్యక్రమానికి తరలివెళ్ళిన గోపాల్‌రెడ్డి అక్కడ మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కెఎల్ఆర్‌తో కలిసి గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

### హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి



చైర్మన్‌తో మాట్లాడుతున్న నాయకులు

**హయత్‌నగర్, జనవరి 31 ప్రభాతవార్త:** గడ్డిఅన్నారం పండ్లమార్కెట్‌లో హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాలయాదిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు చైర్మన్ చిలుకమధుసూదన్ రెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ... కార్మికులు అన్‌లోడింగ్, లోడింగ్ విషయంలో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్మికులకు యూనిఫాం, లైసెన్స్ అందించాలని కోరారు. వీటితో పాటు కార్మికులకు తాగునీటిని అందుబాటులో ఉంచాలని, టాయిలెట్లు, ఇతర సదుపాయాలను కల్పించాలన్నారు. దీనిపై చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ భాస్కరాచారి, మార్కెట్ కమిటీ కార్యదర్శి సానుకూలంగా స్పందించారని, కార్మికులకు సమస్యలు లేకుండా చూస్తామని హామీనిచ్చినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు హరిసింగ్‌నాయక్, నాయకులు కేతరాజు నరసింహ, సైదులు, మార్కెట్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ షరీఫ్, చిన్నాగౌడ్, కోశాధికారి మేతరు పోచయ్య పాల్గొన్నారు.

### వైద్య సేవలు సామాన్యులకు అందుబాటులో ఉండాలి : మంత్రి దామోదర రాజనర్సింహా



వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**సైదాబాద్, జనవరి 31 ప్రభాతవార్త:** వైద్య సేవలు సామాన్యులకు అందుబాటులో ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులు అన్నారు. చంపాపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన చిక్కుడు బాలయ్య మెమోరియల్(సిబిఎం) ఆసుపత్రిని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, డాక్టర్ అనురాధలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు సామాన్యులకు అందుబాటులో ఉండాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. నాగర్‌కర్నూలు ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ దామెదర్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు ఆసుపత్రి ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ సేవాదృక్పథంతో ఆసుపత్రిని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, ఆసుపత్రి భాగస్వామి కటకం శ్రీనివాసచారి, వైద్యులు డాక్టర్ చిక్కుడు యశ్వంత్, డాక్టర్ యుక్త, డాక్టర్ వెంకట్, డాక్టర్ భవాని తదితరులు పాల్గొన్నారు.

### సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు ఇబ్బందిలేకుండా చూస్తున్నాం : కార్పొరేటర్



సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న కొప్పుల నర్సింహారెడ్డి

**హయత్‌నగర్, జనవరి 31 ప్రభాతవార్త:** అపరిష్కృత సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తు న్నామని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని రాజరాజ్వేరికాలనీ, శివంహిల్స్, పవనగిరి కాలనీ ఫేజ్-3లో నిధులు మంజూరైనా వివిధ రకాల కారణాలతో ఎన్నో నెలలుగా సీసీరోడ్లు పెండింగ్‌లో ఉన్నాయి. కార్పొరేటర్ శుక్రవారం వాటికి శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంట్రాక్టర్లు రోడ్డు పను ల్లో నాణ్యతను పాటించాలని సూచించారు. రోడ్లపైకి వచ్చిన ర్యాంపులను, చెట్లు, గోడలను తొలగించి రోడ్డు సాఫీగా ఉండేలా చూసుకోవాలని కాలనీవాసులకు ప్రస్తుత లింకురోడ్డు శివంహిల్స్ నుంచి రాజరాజేశ్వరికాలనీ, బచ్‌పన్ స్కూల్‌వరకు వాహనాల రాకపోలకు సులభ మార్గం అవుతుందని తెలిపారు. మిగిలిన రోడ్లను సైతం మూడు, నాలుగు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు మాధవరెడ్డి, హరిప్రసాద్, శ్యాంసుందర్‌రెడ్డి, నరసింహుడు, హరినాథ్, కొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సెయింట్ జాన్స్ స్కూల్‌లో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



రామంతాపూర్ సెయింట్ జాన్స్ స్కూల్‌లో విజ్ఞాన ప్రదర్శనను తిలకిస్తున్న కాంగ్రెస్ ఇంచార్జ్ ఎం.పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు

**రామంతాపూర్, జనవరి 31 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లోని సెయింట్ జాన్స్‌స్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన ఆహుతులను ఎంతో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సూరం రాంరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ మమతారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి, డివిజన్ అధ్యక్షుడు ఎం.డి. రఫీక్, వల్లపు శ్రీకాంత్‌యాదవ్ తదితరులు సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ శాస్త్ర వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులను మరింత చైతన్యవంతులను చేస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు వివిధ అంశాల పట్ల శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. క్రమశిక్షణతో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. పిల్లలో ఉన్న నైపుణ్యాలు మరింత మెరుగుపర్చుచాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలలో సుమారు 650 ప్రాజెక్టులు ఏర్పాటు చేశారు. పిల్లలను చైతన్యవంతులను చేసే దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ఆహుతులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సూరం రాంరెడ్డి, మమతారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, బుక్కా సురేష్, సత్తన్న, జిల్లు, రాఘవేంద్ర,సందీప్, భాస్కర్, సతీష్‌గౌడ్, అశోక్, జంగయ్య, శాగ శ్రీధర్, సాయి యాదవ్, శంకర్, చింటూ, సలీం పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.